


కల్వరి ప్రేమధార
(ఆధ్యాత్మిక ద్వైమాస పత్రిక)
సంవత్సరమును నీ దయాకిరీటము ధరింపజేసియున్నావు
కీర్తన 65:11
నవంబరు-డిసెంబరు ౨౦౨౩
విడి ప్రతి వెల రూ.20/-
ఎడిటర్:
డా: యన్. జయపాల్



కల్వరి ప్రేమధార ,కల్వరి దర్శనం
సోషల్ మీడియా వీక్షకులకు
విమోచనార్థమైన క్రిస్మస్ మరియు
ఆయన రాకడ కొరకు సిద్ధపరచే
నూతన సంవత్సర
శుభాకాంక్షలు !
Mumbai Get together
28-NOV-2023
Revive 23 Vijayawada
24-OCT-2023
Mancherial Meeting
26-OCT-2023

# కల్వరి ప్రేమధార

ఎడిటర్: యన్.జయపాల్ నవంబరు - డిశంబరు 2023

కల్వరి - 39 { ఈ పత్రిక ఉచితం కాదు, కనీస వార్షిక విరాళము రూ. 200/-. } ధార - 6

## ముఖాముఖి

ప్రభువునందు ప్రియులైన 'కల్వరి ప్రేమధార' పాఠకులకు, 'కల్వరి దర్శనం' టి.వి. ప్రేక్షకులకు, సోషల్ మీడియా వీక్షకులకు క్రీస్తు నామమున శుభమని చెప్పి వ్రాయుట!

హల్లెలూయా! దేవుని మహాకృప వలన ఎంత త్వరితముగా, సురక్షితముగా ఈ సంవత్సరం అంతము లోనికి మనము చేరియున్నామన్నది గుర్తించి ప్రభువును స్తుతిద్దాం! ఈ సంవత్సరము అంతా ప్రభువు చేసిన మేలులను తలంచి, ఆయన యందు ఆనందిద్దాం!

అదే సమయములో ఇన్ని మేలులు చేసిన ప్రభువుకు మనము ఎంత ఋణపడియున్నామో గ్రహించి, మనలను మనము పరిశీలించుకొందాం! ప్రభువు మనలను నమ్మి ఇచ్చిన కుటుంబము, సమయము, డబ్బు అను అవకాశముల విషయములలో మనము నమ్మకస్థులముగా ఉన్నామా? ప్రభువు ఆశించిన స్థాయికి చేరామా అని పరిశీలించుకొందాం!

ప్రభువు లెక్క అడిగితే చెప్పటానికి సిద్ధముగా ఉన్నామా? ప్రభువు మనలను మెచ్చి, 'భళా! నమ్మకమైన మంచి దాసుడా' అనునట్లు, ప్రభువు మన పట్ల కలిగిన చిత్తాన్ని నెరవేర్చుచున్నామా? అని పరిశీలించుకొందాం!

"మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనుల వలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధత యందును ఘనత యందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగి యుండుటయే దేవుని చిత్తము" (I థెస్స 4:4-5); "ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి; యెడతెగక ప్రార్థన చేయుడి; ప్రతి విషయమునందును కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము" (I థెస్స 5:16-18).

ఇంకను ప్రతి విషయములో ఆయన చిత్తమును ఎరిగి, ఆయన సాక్షులుగా మరణము వరకు నమ్మకస్థులుగా ఉందాం!

- ఎడిటర్

Vol-XXVI ISS-VI

Nov-Dec 2023 R.N.I. No.69868/98

### ఈ సంచికలో....

★ దేవునికి అసహ్యమైనవి మాని...
★ ఆమోసు గ్రంథము
★ సంతోషమును గూర్చిన గొప్ప పలుకులు!
★ ప్రభువా! నూతన కార్యము చేయుము
★ అర్థాలు తెలుసుకొందాం!
★ పోరాడు ప్రార్థన
★ ఉపవాస ప్రార్థనలతో సేవ చేసిన అన్న
★ దుష్టుని దోషములు... చిక్కులబెట్టును
★ బైబిలులో చెప్పబడిన పోలికలు
★ సమాధానము లేనివారికి సమాధానము
★ దేవుని చిత్తము యెరిగి...
★ కల్వరి ప్రచురణలు
★ డబ్బు విషయంలో మనమెట్లుండాలి?
★ నరకము ఉన్నదా?
★ బైబిల్లో మన యేసయ్య ప్రతిబింబము
★ చేయగలిగినంతా చేసానా?
★ క్రిస్మస్ ఇవాన్స్
★ టి.వి. పరిచర్యలో పాలిభాగస్థులవ్వండి!
ఇంకా...ఇంకా...ఎన్నెన్నో....

*Our Only Address:*

**JAYAPAUL FOUNDATIONS**
**29, NEW COLONY ROAD,**
**VELACHERY,**
**CHENNAI-600 042.**

Phone : 044-2243 4787
Cell : (0) 98847 07779,
(0) 89 39 39 39 39
E-mail : Enquiry@jayapaul.com
Website : www.jayapaul.org

# దేవునికి అసహ్యమైనవి మాని ఆయనకు ఇష్టులుగా జీవిద్దాం!

**"యెహోవాకు అసహ్యములైనవి ఆరు గలవు, ఏడును ఆయనకు హేయములు అవేవనగా, అహంకార దృష్టియు కల్లలాడు నాలుకయు నిరపరాధులను చంపు చేతులును దుర్యోచనలు యోచించు హృదయమును కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును లేనివాటిని పలుకు అబద్ధ సాక్షియు అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును".** (సామెతలు 6:16-19)

దేవునికి అసహ్యమైనవి, దేవునికి హేయమైనవి ఏవి? దేవునికి అసహ్యమైనవి, దేవునికి హేయమైనవి మనం చేయకుండా ఉంటేనే మనం ఆయనకు హేయులుగా కాకుండా ఉంటాం! ఆయనకు ఇష్టులుగా ఉండాలంటే, ఆయనకు హేయమైనవి మనలో ఉండకుండా చూసుకోవాలి! అవేవనగా...

**1. అహంకార దృష్టి:** అనగా గర్వపు చూపులు. అహంకారి తన చూపులోనే ఏదో ఒక గొప్పతనాన్ని చూపిస్తున్నాను అని అనుకుంటాడే గాని, దేవునికది అసహ్యంగా ఉంటుంది. ఆయన గర్విష్ఠులను ఎదిరిస్తాడు, దీనులకు కృప చూపిస్తాడు. కాబట్టే మన చూపుల్లో కూడా గర్వానికి, అహంకారానికి చోటివ్వకుండా మన కన్నులు పరిశుద్ధపరచబడాలి! మన కన్నులు యేసు వైపు చూచునవిగా, ఆయన ప్రేమను కనుపరచునవిగా ఉండాలి!

**2. కల్లలాడు నాలుక :** నాలుక మూడు అంగుళాలే ఉంటుంది. కాని అది మాటలాడే మాటలు, అది చేసే కీడు ఎంతో విపరీతమైనది. ఈ కల్లలాడు నాలుక అంటే అబద్ధాలాడే నాలుక; ఇక్కడొక మాట, అక్కడొక మాట మాట్లాడే నాలుక! మన మాట అవునంటే అవును, కాదంటే కాదన్నట్టే ఉండాలి కాని; బూటకపు మాటలు మాట్లాడేవారిగా ఉండకూడదు! మన నాలుకను మనం అదుపులో ఉంచుకోవాలి, మన నాలుకకు కళ్ళెం పెట్టుకోవాలని దేవుని వాక్యం హెచ్చరిస్తున్నది. మన నాలుకను దేవునికి అప్పగించుకుందాం, ఆయన మాటలు మాట్లాడడానికి ఉపయోగిద్దాం!

**3. నిరపరాధులను చంపు చేతులు:** అన్యాయంగా మరొకరికి హాని చేసేటటువంటి చేతులు. కత్తితో చంపటం కంటె కలంతో చంపేవాళ్ళు తయారయ్యారు. నిరపరాధులను అనవసరమైన తీర్పులు తీర్చి, వారిని మోసం చేయడానికి సంతకాలు పెట్టి, ఆజ్ఞలు జారీ చేసి అన్యాయం చేసేవారు! అహాబు రాజు నాబోతును చంపించి

పొలం సొంతం చేసుకున్నాడు. అలానే ఈ రోజుల్లో చాలా మురికి పనులు చేసేవారు ఉన్నారు. నీవు దేవుని బిడ్డవైతే, నీ చేతులు మేలు చేయడానికే గాని, కీడు చేయడానికి వాడకూడదు! పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము; ఇతరుల దగ్గర తీసుకోవడం కాదు, మనం ఇవ్వడం నేర్చుకోవాలి!

**4. దురాలోచనలు యోచించు హృదయము :** దుర్యోచనలు యోచించే హృదయం, ఎప్పుడూ ఇతరుల గురించి హాని తలపెట్టే ఆలోచనలు, కీడు చేసే ఆలోచనలు, పాపానికి చోటిచ్చే ఆలోచనలు, చెడిపోయిన తలంపులు దేవునికి చాలా అసహ్యములు! ఆయన కోరుకునేది మన హృదయం! అది అక్కడ గబ్బు గబ్బుగా ఉంటే ఆయన ఎలా ఉండగలడు, ఆయన ఎలా ఇష్టపడతాడు నీలో ఉండ డానికి, నిన్ను దీవించడానికి? అందుకే హృదయశుద్ధి గలవానికి రాజు స్నేహితుడు అవుతాడు అని ఉన్నది. రారాజైన ప్రభువు స్నేహితుడిగా ఉండాలంటే నీ హృదయములో నుండి దురాలోచనలు తొలగించుకోవాలి! దేవుని ఉన్నతమైన తలంపులతో నీ హృదయం నింపబడాలి!

**5. కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములు :** మోసం చేయడానికి, దొంగతనం చేయడానికి, అన్యాయం చేయడానికి, హత్య చేయడానికి, తప్పుడు పనులు చేయడానికి పరుగులెడుతున్నారు మనుష్యులు! దేవుని సువార్తను ప్రకటించడానికి పరుగెత్తే పాదములు దేవునికి ఇష్టములు! సువార్త ప్రకటించువారి పాదములు పర్వతముల మీద ఎంతో సుందరముగా కనబడుతున్నవి అని వాక్యంలో ఉన్నది కదా! మనం నడుస్తున్నాం, ఎక్కడికి నడుస్తున్నాం? ఏం సాధిస్తున్నాం? అన్నది మనం పరీక్షించుకోవాలి! పాపపు పనులు చేయడానికి, కీడు చేయడానికి మనం పరుగులెత్తేవారిగా కాకుండా, ప్రభువు కొరకు పరుగెత్తేవారిగా ప్రభువు వెంట మనము ఉండాలి! అప్పుడే ఆయనకు ఇష్టులుగా ఉంటాం!

**6. లేనివాటిని పలుకు అబద్ధ సాక్షియు :** నీ కంటితో చూడనిదాన్ని, నీ చెవితో విననిదాన్ని నీవెందుకు సాక్ష్యం చెబుతావు? ఎవరో చెప్పారు అని ఒక చెడ్డ మాటను; ఒక ఛాటింగ్‌లో ఎక్కడో ఒక సోషల్ మీడియాలో నువ్వు చూసావు, దాని గురించి నిజనిజాలు నీకు తెలియవు; ముందు వెనుకలు నీకు అర్థం కావు! అయినా దానిని నీవు షేర్ చేస్తూ, అనేకులకు పంచడానికి ప్రయత్నిస్తుంటే; అలాంటి కీడు చేసే మనసు, లేనివాటిని కల్పించే అబద్ధ సాక్ష్యాలు దేవునికి ఇష్టం ఉండవు! ఈ మధ్య మరీ విపరీతమైపోతుంది. సోషల్ మీడియాలో లేనివాటిని పుట్టిస్తారు. వాళ్ళకు తెలియని వ్యక్తి గురించి గాని, విషయం గురించి గాని ఏదో అనుకొని, ఏదో మాటలాడటం; దాన్ని సోషల్ మీడియాలో పెట్టడం, దాన్ని ఏదో షేర్ చేయడం; ఒక చెడుగును ఊరంతా, లోకమంతా వైరల్ అయిపోయింది అని గొప్పగా

చెప్పుకోవడం చూస్తున్నాము కదా! ఇది దేవునికి అసహ్యం! నీకు సంబంధం లేని విషయాలతో పరుల జోలికి పోవాల్సిన అవసరం మనకు లేదు కదా! మన సంగతి మనం చూసుకుంటే మంచిది కదా! దేవునికి ఇష్టులుగా ఉండాలంటే మనం దేవుని ముందు యథార్థపరులుగా ఉందాం!

**7. అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడు :** అన్నదమ్ముల మధ్య జగడాలు పెట్టేవారు; ఇక్కడొక మాట, అక్కడొక మాట చెప్పి అన్నదమ్ములను విడదీయడానికి ప్రయత్నించేవారు, భార్యాభర్తలను విడదీయడానికి ప్రయత్నించేవారు, తల్లిదండ్రులను బిడ్డలను విడదీయడానికి ప్రయత్నించేవారు ఈ రోజుల్లో ఎక్కువై పోతున్నారు. ఇది భయంకరమైన పాపం, ఇది దేవునికి అసహ్యం! సమాధానపరచు వారు ధన్యులు, వారు దేవుని కుమారులు అనబడుదురు. జగడములు పెట్టువారు ధన్యులు, వారిని ఏమందాం? సాతాను కుమారులు అనబడుదురు. మీరు సాతాను కుమారుడుగా ఉంటారా? దేవుని కుమారుడుగా ఉంటారా? ఇద్దరి మధ్య జగడానికి కారణం నువ్వయితే, నువ్వు సాతాను సంబంధివే! అందుకనే ఐక్యతతో ఉన్నవారి మధ్య అనవసరమైన మాటలు వెల్లడి చేసి, గుసగుసలు చెప్పి, నేరారోపణ చేసి, జగడాలు పుట్టించి, నువ్వు సంతోషిద్దామనుకుంటే దేవుడు నిన్ను చూసి దుఃఖపడు తున్నాడు.

ఇవి దేవునికి హేయములు! అహంకార దృష్టి, కల్లలాడు నాలుక, నిరపరాధు లను చంపు చేతులు, దురాలోచనలు యోచించు హృదయము, కీడు చేయుటకు త్వరపడు పాదములు, లేనివాటిని పుట్టించు అబద్ధపు సాక్ష్యము, అన్నదమ్ములలో జగడములు పుట్టించువారు దేవునికి హేయులు. దేవునికి హేయమైన కార్యాలు మనం చేయకుండా ఆయనకు ఇష్టులుగా జీవిద్దాం! ఇకనుండి ముందున్న నూతన సంవత్సరములో ఆయనను మహిమపరుద్దాం!

– యస్. జయపాల్


ప్రార్థించండి! సహకరించండి!

**కల్వరి దర్శనం**

**(టి.వి. కార్యక్రమాలు)**

తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, ఒరియా మరియు బెంగాలీ భాషల్లో వివిధ ఛానల్స్ ద్వారా ప్రసారమవుతున్న "కల్వరి దర్శనం" కార్యక్రమము లకు మీ ప్రార్థనా సహకారములందించండి!

**మరిన్ని వివరములకు 89 39 39 39 39 నంబర్‌కు (ఉ॥ 10 గం॥ల నుండి రా॥ 10 గం॥ల వరకు) ఫోన్ చేయగలరు!**

**మీ విరాళములు పంపుటకు ఈ QR Codeను Scan చేయండి!**

**G/P Pay:9100100888**

# ఆమోసు గ్రంథము

| | | | |
|---|---|---|---|
| *గ్రంథకర్త* | *: ఆమోసు* | *అధ్యాయములు* | *: 9* |
| *కాలము* | *: క్రీ.పూ. 765-750* | *వచనములు* | *: 146* |
| *ముఖ్యాంశము* | *: ఇశ్రాయేలీయుల తీర్పు* | *ముఖ్య వచనములు* | *: 3:1,2; 8:11,12* |

**గ్రంథ విభజన**

*1-2 అధ్యాయములు : ఇశ్రాయేలు, యూదా వారలపై తీర్పు*
*3-6 అధ్యాయములు : దేవుని తీర్పును గురించిన మూడు సందేశాలు*
*7-9 అధ్యాయములు : తీర్పును గురించిన అయిదు దర్శనాలు,*
*ఆదరణను గురించిన అయిదు దర్శనాలు*

ఆమోసు అనగా 'భారము మోయువాడు' అని అర్థము! ఇతడు యెరూషలేముకు దక్షిణముగా 12 మైళ్ళ దూరంలో గల 'తెకోవ' అనే గ్రామ పశువుల కాపరి. తెకోవ బేత్లెహేమునకు ఆరు మైళ్ళ దూరంలో కలదు. ఇతడు యూదుడు, పండ్లతోటలు పెంచేవాడు, మేడిపండ్లను ఏరుకొనేవాడు, గొఱ్ఱెలను పెంచే పశువుల కాపరి! అంతేగాక, ధర్మశాస్త్రమును, కీర్తనలను హృదయములో దాచుకొన్నవాడు. దేశంలో నీతి, న్యాయాలు ఉండాలని ఆశించిన దేశ భక్తుడు!

ఆమోసు నిజమైన దైవభక్తియు, సాంఘిక న్యాయమును విడదీయజాలనివని నమ్మిన ప్రవక్త! దేవుని నీతికి, రోషము గల వాక్యపు మట్టపు గుండుకు సరిపడిన భక్తిని బేతేలులో ప్రబోధించిన రోషము గల ప్రవక్త! ఇతడు దీనుడు (7:4). ఇతడు ఒంటరివాడైనా, ప్రభువును వెంబడించి జీవించిన శ్రమ జీవి! పండితులకు, పామరులకు అర్థమగునట్లు ప్రవచనములు చెప్పిన జ్ఞాని!

ఆనాటి ప్రజల భక్తి వేసవి కాలపు పండ్ల గంపవలె కుళ్ళిపోవుటకు సిద్ధముగా నున్నది. ఆమోసు నిజమును నిర్భయముగా ప్రకటించిన ధైర్యశాలి! దేవుని ప్రజలకు ఒక నిర్దిష్ట శిక్షను ప్రకటించుటకై పిలువబడినవాడు (3వ అధ్యా॥). ప్రకటించబడిన హెచ్చరికలను తిరస్కరించినవారికి శిక్ష తప్పదని చెప్పినవాడు (5వ అధ్యా॥).

తాము దేవునిచే ఏర్పరచుకొనబడిన జనాంగము గనుక మాకు కీడు సంభవించదని చెప్పుకొనుచు, తప్పు భావనలో ఆనాటి ఇశ్రాయేలు ప్రజలు ఉండిరి. నేడు చాలామంది క్రైస్తవులు వీరివలె తాము ఒక పురాతన క్రైస్తవ సంఘములో సభ్యులము గనుకను, బాప్తిస్మము, ప్రభువు బల్ల మున్నగు మతాచారములను గైకొనుచున్నాము గనుకను మేము శిక్షకు పాత్రులు కాబోమని తలంచుచున్నారు. అయితే మన నీతియంతయు దేవుని ముందు మురికిగుడ్డల వలె ఉన్నదని (యెషయా 64:6) బైబిలు తెలియజేయుచున్నది. అందుకే ఆమోసు "దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడుడి" అని హెచ్చరించెను.

ఈ గ్రంథము చివరి భాగములో క్రీస్తు ఏమి చేయనైయున్నాడో తెలియజేయబడి యున్నది. తీర్పు తీర్చడానికి ఆయనకు సర్వాధికారము ఉన్నది (1:1-9). అయితే క్రీస్తు తన ప్రజలను సమకూర్చుకొనును అని 9:11-15 వరకు ఉన్న వచనాలలో గమనించ గలము!

**– ఎడిటర్**

# సంతోషమును గూర్చిన గొప్ప పలుకులు

- సంతోషము, సంతృప్తి సౌందర్య వర్ధకాలు, నిత్య యౌవన పోషకాలు!

  – ఛార్లెస్ డికెన్స్
- సంతోషకరమైన సుదీర్ఘ జీవితానికి 'నవ్వు' ఉత్తమ ఔషధం!
- అందరిని సంతోషపెట్టాలనుకొంటే ఎవ్వరినీ సంతోషపెట్టలేవు!
- సంతోషమనేది ఎగిరిపోయే మేఘములా మాయమైపోతుంది. కాని ఆనందమనేది సూర్యోదయమంత స్థిరమైనది!
- విజయం సాధించడానికి సూత్రం చెప్పలేను గాని, విఫలమవ్వడానికి మాత్రం సూత్రమేమిటంటే ప్రతి ఒక్కరిని సంతోషపెట్టడానికి ప్రయత్నించడం!
- సంతోషాన్ని మించిన సౌందర్య సాధనం మరొకటి లేదు!
- ఇతరులకు సంతోషాన్ని కలిగించకుండా, సంతోషాన్ని పొందే అధికారం; ధనాన్ని ఉత్పత్తి చేయకుండా, ధనాన్ని వాడుకొనే అధికారం మనకు లేదు!
- నిజమైన ఆనందం వస్తువులలో లేదు, మనస్సులోనే ఉంది!
- బహిరంగంగా కనిపించే సంతోషము ఎవరికైనా సొంతమౌతుంది గాని అంతరంగ మందు నిలిచియుండే ఆనందము దేవుని బిడ్డలకు మాత్రమే సొంతం!
- సంతోషం గురించి  ఆలోచించగలం, బోధించగలం, అనుభవించగలం గాని; తెచ్చి యివ్వలేము!
- నవ్వుల ద్వారా కన్న దుఃఖము ద్వారా మనము ఎక్కువ నేర్చుకొంటాము!
- చిరునవ్వు అనేది ముఖాన్ని వెలిగించి, హృదయాన్ని కదిలించే సాధనం!
- పరిపూర్ణమైన నవ్వు రూపానికెంతో సౌందర్యాన్నిస్తుంది!
- చిరునవ్వు ధరించనిదే నీ వస్త్రధారణ ఎప్పుడూ పూర్తి కాదు! – ఎడిటర్


## 16 GB మెమొరీ కార్డ్స్ & పెన్ డ్రైవ్స్

- సందేశాలు సంగీతాలు - యెరూషలేము (60 గంటలు)
- కల్వరి సునాద గీతములు - కుటుంబమును కట్టు సత్యములు (60 గంటలు)
- మీకు తెలుసా? - మన్నా మనకు (60 గంటలు)

**ఒక్కొక్కదాని వెల రూ. 1,000/-. అయితే తగ్గింపు ధరగా రూ. 700/- లకే పొందగలరు!**

మా చిరునామా : **Dr. N. JAYAPAUL, 29, New Colony Road, Velachery, Chennai-600 042.**

మరిన్ని వివరములకు-(0) 89 39 39 39 39

# ప్రభువా! నూతన కార్యము చేయుము!

"ఇదిగో నేనొక నూతనక్రియ చేయుచున్నాను ఇప్పుడే అది మొలుచును మీరు దాని నాలోచింపరా?" (యెషయా 43:19)

ప్రభువు చిత్తమైతే మనం మరో నూతన సంవత్సరంలోనికి ప్రవేశించనై యున్నాము! రాబోయే ఈ నూతన సంవత్సరములో ప్రభువు మనలో ఒక నూతన కార్యము చేయాలని ఆశిస్తున్నాడు! అందుకే "మునుపటివాటిని జ్ఞాపకము చేసికొనకుడి పూర్వకాలపు సంగతులను తలంచు కొనకుడి ఇదిగో నేనొక నూతనక్రియ చేయుచున్నాను ఇప్పుడే అది మొలుచును" (యెషయా 43:18,19) అని ప్రభువు అంటున్నాడు.

దేవుడు మన యెడల చేయదలచుకొన్న కార్యము ఇప్పుడే ప్రారంభమగునట్లు నూతన హృదయాన్ని, ఆశీర్వాదాన్ని నీకిచ్చి గొప్ప మార్పును తెచ్చును.

★ అనేక సంవత్సరాలు మోసగాడిగా ఉన్న యాకోబు, దేవునితో పెనుగులాడిన రాత్రి దేవుడు ఒక్క దెబ్బతో తుంటి నరమును విరుగగొట్టి అతనిలో ఒక నూతన కార్యము చేసెను. తెల్లవారునప్పటికి ఇశ్రాయేలుగా మారిన యాకోబు ఆనాటి నుండి దేవునితో నడిచెను. (ఆదికాండము 32:22-32)

★ లంచగొండిగా, ధనవంతుడిగా జీవిస్తున్న పొట్టి జక్కయ్య; క్రీస్తును చూడాలని చెట్టెక్కినప్పుడు, ఒక్క మాటతో అతని హృదయములో విశ్వాసమును కలుగజేసిన యేసుప్రభువు అతని ఇంటికి వెళ్ళెను. 'నేడు ఈ ఇంటికి రక్షణ వచ్చియున్నది' అని చెప్పెను. (లూకా 19:9)

★ గెరాసేనుల దేశములో కొన్ని వేల దయ్యములు పట్టి పీడించబడుతున్న వ్యక్తిని ఒక్క మాటతో గద్దించగా; దయ్యములు అతనిని వదలెను, అతడు స్వస్థచిత్తు డయ్యెను. (మార్కు 5:1-20)

★ అయిదుగురు భర్తలతో విసిగి వేసారిన జీవితము జీవిస్తున్న సమరయ స్త్రీ బావి దగ్గరకు వచ్చినప్పుడు; ప్రభువు ఆమెతో మాట్లాడగా, నూతన సృష్టిగా మార్చబడిన ఆమె ఊరిలోనికి వెళ్ళి సాక్ష్యమిచ్చెను. (యోహాను 4:1-42)

★ సంఘమును హింసిస్తూ, చెదరగొడుతూ యేసును ద్వేషిస్తున్న సౌలును దమస్కు రోడ్డులో ప్రభువు దర్శించగా; మనోనేత్రములు తెరువబడిన సౌలు, సిలువ వేయబడిన యేసును చూచెను. అప్పటి నుండి సిలువకు సాక్షిగా జీవిస్తూ, అనేకులను రక్షణలోనికి నడిపి, హతసాక్షి అయ్యెను. (అపో. కార్య. 9:1-20)

ఇప్పుడే క్రీస్తు నీలో ఒక నూతన కార్యము చేయాలని ఆశిస్తున్నాడు. నిన్ను నీవు ఆయనకు అప్పగించుకొనుము! ప్రతి రోజు ఆయన వాక్యము చదువుము, ప్రతి రోజు మోకరించి ప్రార్థించుము! ప్రతి వారము ఆలయమునకు వెళ్ళి ఆయనను ఆరాధించుము, నీ దశమభాగముల నిచ్చి ఆయనను ఘనపరచుము, క్రీస్తును గురించి సాక్ష్యమిమ్ము! నూతన హృదయమును కాపాడుకొమ్ము! **- యస్. జయపాల్**

# అర్థాలు తెలుసుకొందాం!

(గత సంచిక తరువాయి...)

| | | | |
|---|---|---|---|
| 1121. | నెహూము | = ఆదరణ | (నెహెమ్యా 7:6) |
| 1122. | నేబై | = నా ఫలములు | (నెహెమ్యా 10:20) |
| 1123. | నేయా | = ఉద్రేకము, సంచారము | (యెహోషువ 19:13) |
| 1124. | నేర్గల్ షరేజరు | = ఓ నేర్గలూ! రాజును కాపాడుము | (యిర్మీయా 39:3,13) |
| 1125. | నేరియ | = సముద్రపు దేవత | (రోమా 16:15) |
| 1126. | నేరీయా | = యెహోవా నా దీపము | (యిర్మీయా 32:12; 36:4) |
| 1127. | నేరు | = దీపము, వెలుతురు | (I సమూ 14:50; II సమూ 2:8) |
| 1128. | నో అమోను | = విగ్రహారాధన జరిగెడు ఒక పట్టణము | (నహూము 3:8) |
| 1129. | నోగహు | = కాంతి, ప్రకాశము | (I దిన 3:7; 14:6) |
| 1130. | నోదాబు | = దాతృత్వము గలది | (I దిన 5:19) |
| 1131. | నోదు | = తిరుగుట, సంచారము | (ఆది 4:16) |
| 1132. | నోపు | = మెంఫెసు | (యెషయా 19:13; యిర్మీయా 2:16) |
| 1133. | నోఫహు | = ఊదుట, ఉన్నత స్థలము | (సంఖ్యా 21:30) |
| 1134. | నోబహు | = మొరుగుట | (సంఖ్యా 32:42) |
| 1135. | నోబు | = ఫలము, ఉన్నత స్థలము | (I సమూ 21:1; యెష 10:32) |
| 1136. | నోయా | = ముఖస్తుతి, చలనము | (సంఖ్యా 26:33; యెహో 17:3) |
| 1137. | నోవద్యా | = యెహోవా ఎదురుపడెను | (ఎజ్రా 8:33; నెహెమ్యా 6:14) |
| 1138. | నోవహు | = విశ్రాంతి, ఆదరణ | (ఆది 5:29; మత్తయి 24:37) |
| 1139. | నోహా | = విశ్రాంతి, నెమ్మది | (I దిన 8:2) |
| 1140. | పంపూలియా | = అన్ని జాతుల వారి దేశము | (అపొ. కార్య. 13:13) |
| 1141. | పగీయేలు | = దేవుని కలిసికొనుట | (సంఖ్యా 1:13; 2:27) |
| 1142. | పతర | = శాపములు చల్లుట | (అపొ. కార్య. 21:1) |
| 1143. | పత్రొబ | = తండ్రి నడత | (రోమా 16:14) |
| 1144. | పత్రోసు | = దక్షిణము | (యెషయా 11:11; యిర్మీయా 44:1) |
| 1145. | పనూయేలు | = దేవుని సముఖము, దేవుని దర్శనము | (లూకా 2:36) |
| 1146. | పరదైసు | = ఉద్యానవనము, పరలోకము | (లూకా 23:43) |
| 1147. | పర్షందాతా | = శాసనము మీరినవాడు | (ఎస్తేరు 9:7) |
| 1148. | పరిసయ్యుడు | = ప్రత్యేకింపబడినవాడు | (మత్తయి 23:26; యోహాను 3:1) |
| 1149. | పరూయహు | = అభివృద్ధి నొందువాడు, చిగిర్చినవాడు | (I రాజులు 4:17) |
| 1150. | పర్మెనాసు | = నమ్మకస్థుడు, నిలిచియుండువాడు | (అపొ. కార్య. 6:5) |

**(సశేషం)**

– ఎడిటర్

# పోరాడు ప్రార్థన

**"అప్పుడు ఆయన - నీవు దేవునితోను మనుష్యులతోను పోరాడి గెలిచితివి గనుక ఇకమీదట నీ పేరు ఇశ్రాయేలే గాని యాకోబు అనబడదని చెప్పెను".**

(ఆదికాండము 32:28)

"అప్పుడు యాకోబు – నేను తిరిగి నా తండ్రి ఇంటికి క్షేమముగా వచ్చునట్లు దేవుడు నాకు తోడైయుండి, నేను వెళ్ళుచున్న ఈ మార్గములో నన్ను కాపాడి, తినుటకు ఆహారమును, ధరించుకొనుటకు వస్త్రములను నాకు దయచేసిన యెడల యెహోవా నాకు దేవుడై యుండును" (ఆదికాండము 28:20,21) అని బేతేలులో యాకోబునకు దేవుడు కనిపించినప్పుడు ప్రార్థించెను.

తిండి, వస్త్రములు, కాపుదల కలిగియుండుటయే దేవుని ఆశీర్వాదమని తలంచి వాటి కొరకు పోరాడెను. గాని శుద్ధమైన, సమాధానకరమైన హృదయము కలిగి యుండుటయే నిజమైన ఆశీర్వాదమని ఎరుగకుండెను. అయితే తాను అడిగిన వన్నియు సంపాదించుకొనిన తరువాత అది ఆశీర్వాదము కాదని గుర్తించి; రెండవసారి శుద్ధమైన, నూతన హృదయము కొరకు దేవుని దూతతో పోరాడుచుండెను (ఆదికాండము 32:24-26). అంతవరకు తండ్రితోను, అన్నతోను, మామతోను పోరాడి ఏమేమో సంపాదించుకోవాలనుకొన్నాడు గాని, ఇప్పుడు ఆధ్యాత్మికమైన ఆశీర్వాదముల కొరకు దేవునితో పోరాడుచున్నాడు.

మనలో అనేకులము మనకు కావలసినవాటి కొరకు, మన ఇష్టము నెరవేర్చు కొనుటకు మనుష్యులతో పోరాడి సంపాదించుకొందుము గాని; దేవుని యొద్ద నుండి నిజమైన ఆశీర్వాదమును సంపాదించుకొనుటకు, పరిశుద్ధమైన హృదయ మును సంపాదించుకొనుటకు దేవుని సన్నిధిలో పోరాడుచున్నామా?

నీవు నన్ను ఆశీర్వదించితేనే గాని నేను నిన్ను వదలనని యాకోబు దేవుని దూతతో తెల్లవారు వరకు పోరాడుచుండెను. ఇట్లు దేవుడు నీ పాపములు క్షమించు వరకు, నీ మనస్సాక్షి శుద్ధీకరింపబడు వరకు దేవుని సన్నిధిలో పోరాడుచున్నావా? యాకోబు దేవునితోను, మనుష్యులతోను పోరాడి గెలిచెను. "తల్లి గర్భమందు యాకోబు తన సహోదరుని మడిమెను పట్టుకొనెను, మగసిరి కలవాడై అతడు దేవునితో పోరాడెను. అతడు దూతతో పోరాడి జయమొందెను, అతడు కన్నీరు విడిచి అతని బ్రతిమాలెను... అక్కడ ఆయన మనతో మాటలాడెను (హోషేయ 12:3,4). ఇట్లు ప్రార్థనలో పోరాడినచో దేవుడు నీతో మాట్లాడును. నిజమైన ఆశీర్వాదములను, జయ జీవితమును ఇచ్చును గనుక ప్రార్థనలో పోరాడుము! **– యన్. జయపాల్**

# ఉపవాస ప్రార్థనలతో సేవ చేసిన అన్న

"ఆషేరు గోత్రికురాలును పనూయేలు కుమార్తెయునైన అన్న అను ఒక ప్రవక్త్రి యుండెను. ఆమె కన్యాత్వము మొదలు ఏడేండ్లు పెనిమిటితో సంసారము చేసి బహుకాలము గడిచినదై, యెనుబది నాలుగు సంవత్సరములు విధవరాలై యుండి, దేవాలయము విడువక ఉపవాస ప్రార్థనలతో రేయింబగళ్లు సేవ చేయు చుండెను. ఆమె కూడ ఆ గడియలోనే లోపలికి వచ్చి దేవుని కొనియాడి, యెరూష లేములో విమోచన కొరకు కనిపెట్టుచున్న వారందరితో ఆయనను గూర్చి మాటలాడు చుండెను". (లూకా 2:36-38)

'అన్న' ఆషేరు గోత్రికురాలు. ఆషేరు యాకోబు, లేయాల కుమారుడు. ఆషేరు అనగా 'సౌఖ్యము, సంతోషము' అని అర్థము! అన్న సుఖ సంతోషములు గల కుటుంబములో జన్మించినదిగా ఉన్నది. ఈమె పనూయేలు కుమార్తె! పనూయేలు అనగా 'దేవుని సముఖము, దేవుని దర్శనము' అని అర్థము! సుఖసంతోషాలు కలిగిన వారనేకులు దేవుని సముఖమును కోరక, ఆయన దర్శనముల కొరకు ఎదురుచూడకుందురు గాని; అన్న సుఖము కంటె దేవుని సముఖమును, లోక దర్శనముల కంటె దేవుని దర్శనములను కోరునదిగా ఉన్నది.

అన్న అనగా 'కృప' అని అర్థము! తానేమైయున్నానో అది దేవుని కృపవలననే యని గుర్తించిన అన్న ఒక ప్రవక్త్రిగా ఉండెను. ప్రవక్త అనగా దేవుని విషయాలను ప్రజలకు బోధించువాడు, ప్రజల అవసరతలను దేవుని యొద్ద విజ్ఞాపన చేయువాడు. అలాగే ప్రవక్త్రి కూడా! అన్న కన్యాత్వము మొదలుకొని ఏడేండ్లు పెనిమిటితో సంసారం చేసిన తరువాత విధవరాలాయెను. అనగా తన చిన్నతనములోనే వైధవ్యానికి గురయ్యెను. తన వైధవ్యాన్ని బట్టి తన్ను తాను నిందించుకొనలేదు, దేవుని దూషించ లేదు, తన యౌవనాన్ని తన ఇష్టానుసారంగా వాడుకొనుటకు ఆశించలేదు.

పౌలు తిమోతికి వ్రాస్తూ, "యౌవనస్థులైన విధవరాండ్రను లెక్కలో చేర్చవద్దు; వారు క్రీస్తునకు విరోధముగా నిరంకుశులైనప్పుడు తమ మొదటి విశ్వాసమును వదలుకొనిరను తీర్పు పొందినవారై పెండ్లాడగోరుదురు. మరియు వారు ఇంటింట తిరుగులాడుచు, బద్ధకురాండ్రగుటకు మాత్రమే గాక, ఆడరాని మాటలాడుచు, వదరుబోతులును పరులజోలికి పోవువారునగుటకును నేర్చుకొందురు" (I తిమోతి 5:11-13) అనెను.

అయితే అన్న మరల పెండ్లాడగోరక, బద్ధకస్థురాలిగా బ్రతుకక, అదుపులేని వ్యక్తిగా తిరుగక; సజీవ యాగముగా తన్ను తాను దేవునికి అప్పగించుకొనెను.

తనను సృష్టించినవాడు తనకు భర్తయై యున్నాడని నమ్మెను. ఒక స్త్రీ తన భర్తకు లోబడిన దాని కంటె ఎక్కువగా దేవునికి లోబడుటకు ఇష్టపడెను. పెండ్లియైన భార్య తన భర్తను సంతోషపరచవలెనని కోరిన దాని కంటె ఎక్కువగా తన ప్రభువును సంతోషపరచుటకు ఇష్టపడెను.

తన జీవితమును దేవుని సేవకు అప్పగించుకొని, 84 సంవత్సరములు విధవరాలై యుండి దేవాలయము విడువక, ఉపవాస ప్రార్థనలతో రేయింబగళ్ళు సేవ చేయుచుండెను. ఈనాడనేకులు దేవాలయమును ఒక విహార స్థలముగాను, అప్పుడప్పుడు దర్శించే ప్రాంగణముగాను ఉంచుచున్నారు. దేవాలయములో కొన్ని గంటలు కూర్చొనుటకు విసిగిపోవుచున్నారు. అయితే అన్న 84 సంవత్సరములు దేవాలయమును విడువక దేవుని సన్నిధిలో కనిపెట్టుకొని యుండెను.

“యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని, దానిని నేను వెదకుచున్నాను; యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును, నా జీవిత కాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నాను” (కీర్తన 27:4) అన్న దావీదు వలె ఉండెను.

ఈనాడనేకులు దేవాలయములో దొరికే ఆధిక్యతల కొరకు, సమృద్ధియైన ఆహారము కొరకు ఆశించుదురు గాని; ఈమె దేవాలయములో మోకాళ్ళూని ప్రార్థించుటకు, ఉపవాస ప్రార్థనలతో రేయింబగళ్ళు దేవునికి మొఱ్ఱపెట్టుకొనుటకు ఇష్టపడెను.

దేవాలయమునకు వెళ్ళి దేవుని ఆరాధించుటయే గాక, ఆయన సన్నిధిలో ఉపవాసముండి ప్రార్థించే అనుభవాలు ఈనాటి భక్తులలో కనబడుట లేదు. అయితే ఉపవాసము అను మాటను గూర్చి; **‘ఉ’** అంటే ఉపేక్షించుకొనుట, **‘ప’** అంటే పరీక్షించుకొనుట, **‘వా’** అంటే వాక్యము ధ్యానించుట, **‘స’** అంటే సమర్పించుకొనుట, **‘ము’** అంటే ముక్తిని చేరుట అని ఒకరన్నారు!

మన హృదయమును శుద్ధిగా కాపాడుకొనుటకు, సాతాను తంత్రాలను ఎదిరించుటకు ఉపవాసము ఎంతో అవసరము! (మార్కు 9:29). యేసు ప్రభువు శరీరధారియై యున్న దినములలో నలభై దినముల ఉపవాస ప్రార్థన తరువాత సాతానును చిత్తుగా ఓడించెను. మోషే నలభై రోజుల ఉపవాస ప్రార్థన తరువాత పది ఆజ్ఞల పలకలను, గొప్ప తేజస్సును పొందెను. ఎస్తేరు మూడు దినముల ఉపవాస ప్రార్థన తరువాత చట్టాన్నే మార్చగలిగెను. అనేకసార్లు ఉజ్జీవం రగుల్కొవ డానికి పశ్చాత్తాపంతో కూడిన కన్నీటి ఉపవాస ప్రార్థనలే ప్రారంభముగా ఉండును.

ఆనాటి పరిసయ్యులు వారమునకు రెండుసార్లు ఉపవాసముండెడివారు. అయితే “శాస్త్రుల నీతికంటెను పరిసయ్యుల నీతికంటెను మీ నీతి అధికము

కానియెడల మీరు పరలోక రాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను" (మత్తయి 5:20) అని ప్రభువు చెప్పెను. గనుక మనము మరి అధికముగా ఉపవాస ప్రార్థనలు చేయుట నేర్చుకోవాలి!

ఆమె దేవాలయములో దేవుని ఆరాధించుట యందు, విజ్ఞాపన ప్రార్థనలు చేయుట యందు తృప్తిపడక; ఆయన ఆలయములో సేవ చేయుచుండెను. పరిచర్య చేయుట గొప్ప భాగ్యము! దేవాలయములో పరిచర్య చేసిన బాలుడైన సమూయేలు గొప్ప ప్రవక్తగా కడదేరెను (I సమూయేలు 3:1,20). మోషే పరిచారకుడుగా ఉన్న యెహోషువ గొప్ప నాయకుడయ్యెను (నిర్గమ 33:11; సంఖ్యా 27:15-23). పరిచర్య చేయించుకొనుటకు కాదు గాని, పరిచర్య చేయుటకే మనుష్య కుమారుడు ఈ లోకమునకు వచ్చెనని ప్రభువు చెప్పెను (మత్తయి 20:28).

ఈనాడనేకులు ఒక విందుశాలకు లేక ఒక వేడుకకు వచ్చినట్లు దేవుని మందిరమునకు వచ్చి పోవుట ఎంత విచిత్రము! "నీ ఆవరణములో ఒక దినము గడుపుట వెయ్యి దినముల కంటె శ్రేష్ఠము, భక్తిహీనుల గుడారములలో నివసించుట కంటె నా దేవుని మందిర ద్వారము నొద్ద నుండుట నా కిష్టము" (కీర్తన 84:10) అని దేవుని వాక్యము తెలియజేయుచున్నది. 'ఇది నా దేవుని మందిరము; ఈ మందిరమును క్రమపరచవలసిన, శుభ్రపరచవలసిన భారము నా మీద ఉన్నదన్న ఆలోచన లేకపోవటం ఎంత విచారం! ఆలయమునకు క్రొత్తగా వచ్చినవారికి క్రీస్తు సువార్తను మనము అందించవలసి యున్నది గదా!

అన్న దేవాలయములో పరిచర్య చేస్తూ, దేవుని కొనియాడుచుండెను. ఆమె దేవాలయములోనికి వచ్చిన వారందరికి, విమోచన కొరకు కనిపెట్టుకొన్న వారందరికి రానున్న మెస్సీయ గురించి, విమోచకుడైన క్రీస్తును గురించి చెప్పుచుండెను. ఆమె దేవాలయమునకు వచ్చిన వారందరితో దేవుని విషయములు మాట్లాడు చుండెను. ఈనాడనేకులు దేవాలయమునకు వచ్చి లోక విషయాలు, స్వంత విషయాలు మాట్లాడుకొనుటకు ప్రాముఖ్యత నివ్వటం ఎంత విచారం! "అపవిత్రమైన వట్టి మాటలకు విముఖుడవై యుండుము. అట్టి మాటలాడువారు మరి యెక్కువగా భక్తిహీనులగుదురు. కొరకుపుండు ప్రాకినట్టు వారి మాటలు ప్రాకును" (II తిమోతి 2:16,17) అని పౌలు తిమోతిని హెచ్చరిస్తున్నాడు.

అన్న దేవాలయమునకు వచ్చిన వారితో తనను గురించి కాక, ప్రభువును గురించి చెప్పునదిగా ఉండెను. ఆమె దేవాలయములో గడిపిన 84 సంవత్సరముల అనుభవం ఆమెను మరింత దీనురాలిగా, విశ్వాసిగా మార్చెనే గాని; అతిశయానికి, స్వనీతికి ఎంత మాత్రము చోటివ్వలేదు. ఈనాడనేకులు ఆత్మానుసారులుగా

ప్రారంభించి, శరీరానుసారులుగా పరిపూర్ణులగుచున్నారు (గలతీ 3:3). అయితే అన్న మెస్సీయను చూచువరకు విశ్వాసముతో కనిపెట్టుకొనియుండెను. ఎనిమిదవ దినమున శిశువుగా నున్న యేసును మరియ, యోసేపులు దేవాలయములోనికి తీసికొని వచ్చినప్పుడు ఆ చిన్న బాలునిలో పరిపూర్ణుడైన, విమోచకుడైన క్రీస్తును చూచి, దేవుని కొనియాడెను.

మన విశ్వాస జీవితమెలా ఉన్నది? కనీసం వారమునకు రెండు, మూడు సార్లైనా క్రమముగా దేవాలయమునకు వెళ్ళుచున్నామా? దేవుని వాక్యము వినుటకు, దేవుని సన్నిధిలో ప్రార్థించుటకు తగినంత సమయాన్ని గడుపుచున్నామా? దేవుని పరిచర్యలో పాలుపంపులు పొందుచున్నామా? దినమునకు ఒక్కసారైనా కనబడిన వారికి రానైయున్న మెస్సీయను గురించి చెప్పుచున్నామా? అని పరీక్షించుకొందాం!

**– యన్. జయపాల్**

## దుష్టుని దోషములు వానిని చిక్కులబెట్టును!

కోడిగ్రుడ్లు ఉడకబెట్టుకొని తిన్నట్లుగా, కప్పలను ఉడకబెట్టుకొని తినే ఒకడు బ్రతికి ఉన్న కప్పనే ఉడకబెట్టాలని ఆశపడ్డాడు! వేడివేడి నీళ్లలో కప్పను తెచ్చివేయడానికి ప్రయత్నించుచుండగా, అది దూకి బయటపడిపోవుచుండెను.

కాబట్టి అతడు ఏమి చేసాడంటే – ఒక చిన్న కుండలోని చల్లటి నీళ్ళలో కప్పను వేసి, ఆ కుండను పొయ్యి మీద పెట్టి, క్రింద సన్నని మంటను పెట్టెను. కొంచెం కొంచెం వేడెక్కుచున్న నీళ్ళకు అలవాటుపడుచున్న కప్ప ఎగరటానికి ఎటువంటి ప్రయత్నం చేయక, చివరికి చచ్చి ఊరుకొంది.

అలాగే సాతానుడు మనలను కొంచెం కొంచెంగా పాపమునకు బానిసలుగా చేసి, చివరికి మనకు తెలియకుండానే చచ్చిన స్థితిలోనికి వెళ్ళి పాతాళమునకు జారునట్లుగా చేయును. ఇది చిన్న సిగరెట్టే గదా! ఒక పెగ్గు బ్రాందీయే గదా! అని ప్రారంభించిన అనేకులు తమ శరీరములను చావునకు గురిచేసుకొంటున్నారు. పాపము ప్రారంభములో తియ్యగా అనిపించినప్పటికి, చివరికది సర్పము వలె కాటువేయును.

"దుష్టుని దోషములు వానిని చిక్కులబెట్టును. వాడు తన పాప పాశముల వలన బంధింపబడును" (సామెతలు 5:22) మరియు "మీ పాపము మిమ్మును పట్టుకొనును" (సంఖ్యా 32:23). కాబట్టి పాపమునకు చోటియ్యక, పరిశుద్ధముగా బ్రతుకుము! కీడుగా కనిపించిన దానికి దూరముగా ఉండుము (I థెస్స 5:22) అని బైబిలు హెచ్చరిస్తున్నది.

**– ఎడిటర్**

# బైబిలులో చెప్పబడిన పోలికలు

(గత సంచిక తరువాయి....)

- ✦ కర్ణ పిశాచి స్వరము వలె (యెషయా 29:4)
- ✦ లెక్కకు ఇసుక రేణువులంత విస్తారము (యెషయా 29:5)
- ✦ ఎగిరిపోవు పొట్టు వలె (యెషయా 29:5)
- ✦ గూఢమైన గ్రంథ వాక్యముల వలె (యెషయా 29:11)
- ✦ పాపమునకు పాపము కూర్చుకొనునట్లుగా (యెషయా 30:1)
- ✦ ఎత్తయిన గోడ నుండి జోగిపడబోవుచున్న గోడ అండ వలె (యెషయా 30:13)
- ✦ కుమ్మరి కుండ పగులగొట్టబడునట్లు (యెషయా 30:14)
- ✦ పర్వతము మీద నుండు కొయ్యవలెను (యెషయా 30:17)
- ✦ కొండ మీద నుండు జెండా వలెను (యెషయా 30:17)
- ✦ దహించు అగ్నిజ్వాల వలె (యెషయా 30:27)
- ✦ కుతికల లోతు వచ్చు ప్రవాహమైన నది వలె (యెషయా 30:28)
- ✦ గంధక ప్రవాహము వలె (యెషయా 30:33)
- ✦ గాలికి మరుగైన చోటు వలెను (యెషయా 32:2)
- ✦ గాలివానకు చాటైన చోటు వలెను (యెషయా 32:2)
- ✦ ఎండిన చోట నీళ్ల కాలువల వలెను (యెషయా 32:2)
- ✦ అలసట పుట్టించు దేశమున గొప్ప బండ నీడ వలెను (యెషయా 32:2)
- ✦ చీడ పురుగులు కొట్టివేయునట్లు (యెషయా 33:4)
- ✦ మిడతలు ఎగిరిపడునట్లు (యెషయా 33:4)
- ✦ కాలుచున్న సున్నపు బట్టీల వలెను (యెషయా 33:12)
- ✦ అగ్నిలో కాల్చబడిన ముళ్లవలెను (యెషయా 33:12)
- ✦ నిమ్మళమైన కాపురముగాను (యెషయా 33:20)
- ✦ తియ్యబడని గుడారముగాను (యెషయా 33:20)

**(సశేషం)** బైబిలు నుండి సేకరించినది – పాస్టర్. కిరణ్

## కనుక్కోండి చూద్దాం! (రోమీయులకు వ్రాసిన పత్రిక నుండి ప్రశ్నలు) :

1. పరిశుద్ధాత్మ ద్వారా ఏది మన హృదయములలో కుమ్మరింపబడియున్నది?
2. పాపము వలన వచ్చు జీతమేమి?
3. దేని కొరకు సృష్టి మిగుల ఆశతో తేరి చూచుచు కనిపెట్టుచున్నది?
4. వినుట వలన ఏమి కలుగును?
5. మనము బ్రదికినను చనిపోయినను ఎవరి వారమై యున్నాము?

**జవాబులు:** 1. దేవుని ప్రేమ (5:5) 2. మరణము (6:23) 3. దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు (8:19) 4. విశ్వాసము (10:17) 5. ప్రభువు వారము (14:8)

# సమాధానము లేనివారికి సమాధానము

"ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును". (యెషయా 9:6)

మన ప్రభువు సమాధానకర్త! ఆయన మనకు సమాధానము ననుగ్రహించు దేవుడైయున్నాడు. ఈ లోకము అసమాధానముతో నిండియున్నది. కారణము - ఈ లోకమంతయు దుష్టునియందున్నది (I యోహాను 5:19) అని దేవుని వాక్యము చెప్పుచున్నది. దుష్టుడైన సాతాను మనుష్యులలో నెమ్మది, సమాధానము, సంతోషము, ఆరోగ్యము, ప్రేమ లేకుండా చేసి; ఆందోళన, కోపము, అనారోగ్యము, పగ, హత్యలు, శత్రుత్వముతో నింపుచున్నాడు. గనుకనే సమాధానము కొరకు "సృష్టి యావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవవేదన పడుచున్నది" (రోమా 8:22).

ఇటువంటి సృష్టిని బాగుచేయుటకు యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చెను. "యేసుక్రీస్తు అందరికి ప్రభువు. ఆయన ద్వారా దేవుడు సమాధానకరమైన సువార్తను ప్రకటించెను" (అపొ. కార్య. 10:36). అందుకే యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా మరియ గర్భమున ఉద్భవించి, ఈ లోకములో జన్మించినప్పుడు గబ్రియేలు దూత గొల్లలకు ఈ శుభవర్తమానము అందించెను. "వెంటనే పరలోక సైన్యసమూహము ఆ దూతతో కూడ నుండి - సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానమును కలుగును గాక అని దేవుని స్తోత్రము చేయుచుండెను" (లూకా 2:13,14).

గనుక సమాధానము లేని ఈ లోకానికి ప్రభువు ద్వారానే సమాధానము లభిస్తుంది. ఎందుకంటే "మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను" (యెషయా 53:5). మన రోగములు, వ్యసనములు, కన్నీరు అన్నియు ఆయనే సిలువలో భరించెను. ఈ లోకమిచ్చే సమాధానము, సంతోషము కొద్ది నిమిషములే ఉంటుంది. అయితే ప్రభువిచ్చే సంతోష సమాధానాలు మన జీవితకాలమంతా ఉంటాయి! సమాధానకర్తయైన దేవుడు మనకు తోడుగా ఉన్నప్పుడు ఎలాంటి ఒత్తిడులైనను సరే, ప్రతి విధమైన సాతాను తంత్రాలను మన కాళ్ల క్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును (రోమా 16:20). హల్లెలూయ!

- శ్రీమతి సులోచన పాల్

# దేవుని చిత్తము యెరిగి
# నూతన సంవత్సరము కొరకు సిద్ధపడదాం!

దేవుని చిత్తము అనగా ఆయన ఇష్టము, ఆయన మన కొరకు మొదటి నుండి కలిగియున్న తలంపుల నెరవేర్పు; ఆయన ఉద్దేశ్యములు, ఆశలు మన పట్ల జరుగుట అని చెప్పవచ్చును. మన కొరకు దేవుని మనస్సులో ఉన్న ఆలోచనే దేవుని చిత్తము! మానవులమైన మనము ఎలా జీవించాలని దేవుడు ఆశించెనో అదే దేవుని చిత్తము!! ఆయన ముందుగా ఏమి ఉద్దేశించెనో అవి నెరవేర్చటం దేవుని చిత్తము!!! “నా ఆలోచన నిలుచుననియు నా చిత్తమంతయు నెరవేర్చుకొనెదననియు చెప్పుకొనుచు ఆది నుండి నేనే కలుగబోవు వాటిని తెలియజేయుచున్నాను” (యెషయా 46:10).

ఆయన మన కొరకు ఆశించిన తలంపులు ఉన్నతమైనవి, ఆశీర్వాదకరమైనవి. “నా తలంపులు మీ తలంపుల వంటివి కావు మీ త్రోవలు నా త్రోవల వంటివి కావు ఇదే యెహోవా వాక్కు. ఆకాశములు భూమికి పైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గముల కంటె నా మార్గములు మీ తలంపుల కంటె నా తలంపులు అంత ఎత్తుగా ఉన్నవి” (యెషయా 55:8,9) అనియు; “నేను మిమ్మును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములే గాని హానికరమైనవి కావు; ఇదే యెహోవా వాక్కు” (యిర్మీయా 29:11) అనియు ప్రభువు అంటున్నాడు. గనుక దేవుని చిత్తము ఉత్తమము అని మనము గ్రహించాలి!

## దేవుని చిత్తములో ఉన్న విధములు :

1. **అందరి పట్ల ఒకే రీతిగా ఉన్న సాధారణ దేవుని చిత్తము**
2. **అనుమతించబడిన దేవుని చిత్తము**
3. **నీ పట్ల ప్రత్యేకముగా ఉన్న దేవుని చిత్తము**

మనందరి పట్ల కొన్ని విషయములలో దేవుని చిత్తము ఒకటియే అయినప్పటికి; ప్రతి వ్యక్తి కొరకు ఆయనకు ప్రత్యేకమైన ఉద్దేశ్యములు ఉన్నవి!

## 1. సాధారణ దేవుని చిత్తము :

సీనాయి కొండ మీద రాతి పలకలపై దేవుడు తన చేతి వ్రేలితో వ్రాసిన పది ఆజ్ఞలు మానవులమైన మనందరి పట్ల దేవుని చిత్తమును బయలుపరచుచున్నవి. ప్రతి మానవుడు జీవించవలసిన, అందరికి వర్తించిన దేవుని చిత్తము పది ఆజ్ఞలు! (నిర్గమకాండము 20వ అధ్యాయము చదవండి!)

**i. నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు :** తన ఆకారములో తన రూపములో మనలను చేసుకొని; తన ఊపిరి మనకిచ్చిన దేవుడు మనమాయనను ఘనపరచవలెనని ఆశిస్తున్నాడు. మనము దేవుని కంటె అధిక స్థానాన్ని దేనికీ ఇవ్వకూడదని ఆయన కోరుకొంటున్నాడు. అదే మన పట్ల ఆయన చిత్తం!

**ii. దేని రూపమునైనను చేసి దానికి సాగిలపడకూడదు :** ఆకాశము నా సింహాసనము, భూమి నా పాదపీఠము అన్న అనంతమైన దేవుని స్వరూపాన్ని మానవ కల్పితమైన ఊహలకు అనుగుణంగా మార్చి విగ్రహారాధన చేయకూడదని దేవుడు కోరుకొంటున్నాడు. ఏ రూపమునకు గాని, ఏ వ్యక్తికి గాని, ఏ వస్తువుకు గాని దేవుని కంటె ప్రాముఖ్యమైన స్థానమిచ్చి సాగిలపడినప్పుడు అది విగ్రహారాధన అగును. మనమాలాగు చేయకూడదన్నది ఆయన చిత్తం!

**iii. నీ దేవుని నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు :** దేవుని నామము ఉన్నతమైనది. దేవుని యందు మనం భయభక్తులు కలిగి ఆయన నామం ఘనపరచాలి! ఆయనను ఆత్మతో సత్యముతో ఆరాధించవలెను గాని; ఆచార సంబంధమైన భక్తి, వ్యర్థంగా దేవుని నామాన్ని ఉచ్చరించటం ఆయన కిష్టం లేదు.

**iv. విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించవలెను :** ఆదిలో దేవుడు ఆరు దినములలో సృష్టిని చేసి, ఏడవ దినమును విశ్రాంతి దినముగా పరిశుద్ధ పరచెను. మానవుని శరీర అవసరతల కొరకు ఆరు దినములు కష్టించి పనిచేసి నప్పటికి, ఏడవ దినమున ఆయనను ఆరాధించి, ఆయన సన్నిధిలో ఆనందించి, ఆత్మబలము పొందవలెననునది ఆయన చిత్తం!

**v. నీ తల్లిని నీ తండ్రిని సన్మానింపవలెను :** మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రు లను మనము ప్రేమించి, గౌరవించి, సన్మానించాలన్నదే దేవుని కట్టడ! దేవుని ప్రేమించే మనం ఆ ప్రేమను మన చుట్టూ ఉన్నవారికి మరి ముఖ్యంగా మన తల్లిదండ్రుల పట్ల కనుబరచవలెననునది ఆయన చిత్తం!

**vi. నరహత్య చేయకూడదు :** మానవుని పాపం ద్వారా ద్వేషం, ఈర్ష్య లోకంలో ప్రవేశించి; పోట్లాటలకు, హత్యలకు కారణమైనది. అయితే దేవుని కలిగిన మనం ఇతరులను క్షమించి ప్రేమించునట్లు; కీడుకు ప్రతికీడు చేయక, మేలుతో కీడును జయించాలన్నది ఆయన చిత్తం!

**vii. వ్యభిచరింపకూడదు :** దేవుడు ఏర్పరచిన క్రమము పాపము వలన పాడై మనుష్యులు కామాతురతకు, వ్యభిచారమునకు చోటిచ్చిరి గాని; మనం దురేచ్ఛ లకు, అపవిత్రతకు చోటియ్యక మన దేహాలను దేవాలయములుగా కాపాడుకొని పరిశుద్ధులై యుండాలనేది ఆయన ఆశ!

**viii. దొంగిలకూడదు :** మొదటి నుండి దొంగ దోచుకొనువాడిగా ఉన్న సాతాను స్వభావం దేవుని రూపములో ఉన్న మనలో కనబడకూడదని, మనము స్వార్థంతో దొంగిలించేవారిగా ఉండక, త్యాగంతో యిచ్చేవారిగా ఉండాలనేది ఆయన వాంఛ!

**ix. అబద్ధ సాక్ష్యము పలుకకూడదు :** దేవుడు సత్యవంతుడు. ఆయనే సత్యం! గనుక మనం కూడా సత్యాన్ని వెంబడించాలనేది ఆయన ఆశ! సాతాను అబద్ధికుడు, అబద్ధమునకు జనకుడు. వాడిలో సత్యమే మాత్రము లేదు. అబద్ధమును ప్రేమించి జరిగించు వారందరు అగ్ని గంధకములతో మండు గుండములో పాలు పొందుదురు. మనమాలాగు ఉండకూడదన్నది దేవుని ఆశ!

**x. నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు :** మనం ఒకరినొకరు ప్రేమించుకొని, ఒకరికొకరు యిచ్చుకొనే వారిగానే ఉండాలి గాని ఇతరుల నుండి ఆశించే దౌర్భాగ్యులుగా ఉండకూడదన్నదే దేవుని చిత్తం!

వీటినే నూతన నిబంధనలో క్రీస్తు రెండు ఆజ్ఞలుగా క్లుప్తపరచెను. “నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణ బలముతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ. నీవు నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననునది రెండవ ఆజ్ఞ” (మార్కు 12:30,31). పది ఆజ్ఞలలో మానవుడు దేవుని పట్ల, తన పొరుగువాని పట్ల ఏలాగు జీవించాలో వివరించబడినది. ఆ విధముగా దేవునితో, మనుష్యులతో సరైన రీతిగా జీవించుట ప్రేమ ద్వారానే సాధ్యమని యేసుప్రభువు తెలియజేసెను (రోమా 13:9 చదవండి!)

మరికొన్ని విషయాలలో దేవుని చిత్తము అందరి పట్ల ఒకటే! “ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి; యెడతెగక ప్రార్థన చేయుడి; ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము” (I థెస్స 5:16-18). అలాగే “మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనుల వలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధత యందును ఘనత యందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగియుండుటయే దేవుని చిత్తము” (I థెస్స 4:4-5). మనమందరము పరిశుద్ధంగా ఉండాలని, సంతోషముగా ఉండాలని, ప్రార్థనతో జీవించాలని, దేవుడు ఇచ్చిన వాటికి ఆయనకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించాలనేది దేవుని చిత్తము. ఇది అందరి పట్ల ఒకే రీతిగా ఉన్న సాధారణ దేవుని చిత్తము!

**- యస్. జయపాల్**

**(సశేషం)** **(మిగిలిన రెండు అంశాలు రాబోయే సంచికలో తెలుసుకొందాం!)**

గొప్ప అవకాశము! పది సంవత్సరాల

# 'కల్వరి ప్రేమధార'ల స్పైరల్ బౌండ్ బుక్స్

2013, 2014, 2015, 2016, 2017, 2018, 2019, 2020, 2021, 2022 మరియు 2023 సంవత్సరముల 'కల్వరి ప్రేమధార' పత్రికలు ఏ సంవత్సరానివి ఆ సంవత్సరం స్పైరల్ బౌండ్ బుక్స్‌గా (మొత్తం 11) సిద్ధంగా యున్నవి! ఒక్కొక్క బౌండ్ బుక్ వెల రూ. 150/-.

దేవుని వాక్యము ఎప్పుడుబడితే అప్పుడు, ఎక్కడబడితే అక్కడ చదువుకొని ధ్యానించుటకు, బోధించుటకు, నేర్పించుటకు పది సంత్సరములలో ప్రభువు బయలుపరచిన సంగతులు మీ దగ్గర ఉండుటకు ఇప్పుడు గొప్ప అవకాశముగా 10 సంవత్సరముల 'కల్వరి ప్రేమధార' బౌండ్ బుక్స్ సిద్ధముగా ఉన్నవి!

ఇప్పుడు క్రిస్మస్, న్యూ ఇయర్ సందర్భముగా ఇతరులకు కూడా మీరు క్రిస్మస్ కానుకగా పంపించుటకు అనుకూలముగా కేవలము రూ. 500/- లకే అందించ బడును. మీ స్నేహితులకు, బంధువులకు క్రిస్మస్ కానుకగా దేవుని వాక్యాన్ని పంపండి! బౌండ్ బుక్స్ పంపవలసిన చిరునామాను వివరముగా తెలియజేయండి! రిజిస్టర్డ్ పోస్ట్‌లో గిఫ్ట్ ప్యాక్‌గా పంపెదము! (రిజిస్టర్డ్ పోస్ట్ ఖర్చు రూ. 70/-). ఇప్పుడే రూ. 570/- లను Online/ G-Pay/ Phone Pe ద్వారా పంపండి!

**మా చిరునామా :**

**Dr. N. JAYAPAUL,**
**29, New Colony Road,**
**Velachery, Chennai - 600 042.**

**మరిన్ని వివరములకు**
**89 39 39 39 39 నంబర్‌కు**
**(10 A.M. - 10 P.M.) ఫోన్ చేయగలరు!**

**మీ విరాళములను ఇప్పుడు**
**G-Pay/ Phone Pe ద్వారా పంపండి!**

జీ-పే ఫోన్-పే

**G/P Pay:9100100888**

**DR. JAYAPAUL ఛానెల్ సబ్‌స్క్రైబ్ చేయండి! లైక్ చేయండి! షేర్ చేయండి!**

సోషల్ మీడియా ద్వారా వాక్యము వింటున్న మీరు మీ ప్రార్థనావసరతలను, సాక్ష్యములను 95 0000 1111 నంబర్‌కు Text లేక Audio ద్వారా whatsapp చేయండి!

ప్రకటనలు :

# కల్వరి ప్రచురణలు

**మీ ఆధ్యాత్మిక జీవితానికి సహాయపడే Dr.N. జయపాల్ గారి రచనలు**

| | | |
|---|---|---|
| 1. | బైబిల్లోని పుస్తకములలో క్రీస్తు | 100.00 |
| 2. | బైబిల్లోని పదాలకు అర్థాలు | 100.00 |
| 3. | కల్వరి సిరులు | 100.00 |
| 4. | ఫలించుటకు సహకారి | 100.00 |
| 5. | మీకు తెలుసా? | 100.00 |
| 6. | గొప్ప పలుకులు | 100.00 |
| 7. | జ్ఞానవంతురాలు-మూఢురాలు | 100.00 |
| 8. | కొనియాడబడిన స్త్రీలు | 100.00 |
| 9. | యౌవనుడా! నీ గమ్యమేది? | 100.00 |
| 10. | రాజుల చరిత్ర | 100.00 |
| 11. | కరుణ కథలు | 100.00 |
| 12. | సువార్త కథలు | 100.00 |
| 13. | అగ్ని సందేశములు | 100.00 |
| 14. | దేవుని వాక్య ధ్యానములు | 100.00 |
| 15. | ప్రసంగసాగరము | 100.00 |
| 16. | ఉజ్జీవ ప్రసంగములు | 100.00 |
| 17. | ప్రసంగ జ్వాలలు | 100.00 |
| 18. | ప్రకటన సందేశములు | 100.00 |
| 19. | కల్వరి యోధులు | 100.00 |
| 20. | సిలువ సాక్షులు | 80.00 |
| 21. | మేము దేవుని జతపనివారము | 50.00 |
| 22. | హృదయ రహస్యములు | 80.00 |
| 23. | ప్రభువా! నీ అడుగుజాడలలో | 50.00 |
| 24. | సిలువమూర్తి శిష్యులు | 40.00 |
| 25. | ఆత్మఫలమేమనగా | 40.00 |
| 26. | క్రీస్తు ప్రేమ కథలు | 40.00 |
| 27. | ప్రభువా! ప్రార్థన నేర్పుము | 45.00 |
| 28. | ప్రియుడా! ప్రార్థించు | 45.00 |
| 29. | ఉపవాస ప్రార్థనా శక్తి రహస్యం | 45.00 |
| 30. | హృదయ పరిశోధన | 40.00 |
| 31. | ఏది నీ మార్గము? | 40.00 |
| 32. | ప్రత్యక్షపు గుడారములో క్రీస్తు | 40.00 |
| 33. | యేసులో సురక్షత | 30.00 |
| 34. | నేను ఉన్నవాడను | 40.00 |
| 35. | గుంటనక్కలను పట్టుకొనుడి | 45.00 |
| 36. | సిలువ ప్రేమ | 40.00 |
| 37. | అంత్యదినములలో అపాయములు | 40.00 |
| 38. | హృదయ పరీక్ష | 30.00 |
| 39. | నిజ క్రైస్తవులు | 40.00 |
| 40. | చిన్నవి నాలుగు కలవు | 40.00 |
| 41. | పండుగలు అప్పుడు-ఇప్పుడు | 30.00 |
| 42. | సమస్యల్లో ఉన్నారా? | 40.00 |
| 43. | ప్రభువా! నీ చిత్తములో సాగనిమ్ము | 30.00 |
| 44. | ప్రభువా! ఆత్మల భారమిమ్ము | 30.00 |
| 45. | ప్రభువా! నన్ను పరిశోధించుము | 30.00 |
| 46. | ప్రభువా! నన్ను కనికరించుము | 30.00 |
| 47. | ప్రభువా! నన్ను వాడుకొనుము | 30.00 |
| 48. | ప్రభువా! విరిగిన హృదయమిమ్ము | 30.00 |
| 49. | విత్తువాని ఉపమానము | 30.00 |
| 50. | కృపగల ఉపదేశములు | 100.00 |

**ఈ 50 పుస్తకముల మొత్తం వెల రూ. 3,220/-**
**అయితే మొత్తం ఈ 50 పుస్తకముల సెట్ కావలసినవారు**
**ప్రత్యేకమైన తగ్గింపుగా కేవలం రూ. 2,700/- లకే పొందగలరు!**
**(రిజిస్టర్డ్ పోస్ట్ ఖర్చు ఉచితం!)**


ఇప్పుడు క్రిస్మస్ మరియు న్యూ ఇయర్ సందర్భముగా ఇతరులకు కూడా మీరు క్రిస్మస్ కానుకగా పంపించాలనుకొంటే మీ చిరునామాను లేదా మీరు ఎవరికి వీటిని బహూకరించాలనుకొంటున్నారో వారి చిరునామాను వివరముగా తెలియజేయండి! రిజిస్టర్డ్ పోస్ట్‌లో గిఫ్ట్ ప్యాక్‌గా పంపుటకు అదనంగా మరో రూ. 50/- కలపండి! ఇప్పుడే రూ. 2,750/- లను Online/ G-Pay/ Phone Pe ద్వారా పంపి, పొందగలరు!

**For More Details : 8939393939 (10 A.M.-10 P.M.)**

# డబ్బు విషయములో మనమెట్లుండాలి?

"కాబట్టి మీరు అన్యాయపు సిరి విషయములో నమ్మకముగా ఉండనియెడల సత్యమైన ధనమును ఎవరు మీ వశము చేయును? మీరు పరుల సొమ్ము విషయములో నమ్మకముగా ఉండనియెడల మీ సొంతమైనది మీకు ఎవడిచ్చును?" (లూకా 16:11,12) అని ప్రభువు చెప్పెను. నశించిపోయే అన్యాయపు డబ్బు విషయములో మనము నమ్మకస్థులుగా ఉండాలని, కొంచెములో నమ్మకస్థులైన వారికి ఎక్కువ అనుగ్రహించబడునని ప్రభువు చెప్పెను. మోషే నా ఇల్లంతటిలో నమ్మకస్థుడని సాక్ష్యమిచ్చెను (సంఖ్యా 12:7).

**జార్జి ముల్లర్** అనే భక్తుడు డబ్బు విషయంలో ఎంతో నమ్మకంగా ఉండాలని అది దేవుడు తనకు అప్పగించిన పరిచర్యయని నమ్మెను. గనుక డబ్బు విషయంలో ఇలా తీర్మానించుకొన్నాడు.




1. ఎప్పుడూ డబ్బు దాచుకోకూడదు.
2. అప్పు చేసి దేనిని కొనకూడదు.
3. ఎవరిని దేహీ అని డబ్బు అడగకూడదు.
4. నెలకింతని జీతము తీసుకొని దేవుని సేవ చేయకూడదు.

ఇలా తీర్మానం చేసుకొన్న జార్జి ముల్లర్ని దేవుడు ఏనాడూ విడిచిపెట్టలేదు. ఐదు అనాథ ఆశ్రయాలను స్థాపించి, అనేక వేల మంది బిడ్డలను పోషించుటకు కొన్ని లక్షల డాలర్లను ప్రార్థన ద్వారా పొందెను.




**హడ్సన్ టేలర్** అనే మిషనెరీ ఏమీ లేనివాడై చైనా దేశమునకు వెళ్ళినను విశ్వాసముతో గొప్ప సేవ చేసి, 'చైనా ఇన్‌లాండ్ మిషన్'ను స్థాపించి అనేక ఆత్మలను రక్షించి, మిషనెరీలను పోషించెను. 'దేవుని చిత్తములో చేసిన దేవుని సేవకు దేవుని సహాయము తక్కువ కాదు' అని సాక్ష్యమిచ్చెను.



**జాన్ వెస్లీ** అనే భక్తుడు ఆంగ్లదేశ అపొస్తలుడుగా పేరు పొందిన ఉజ్జీవకర్త! ఆయన, 'డబ్బు–అది పెంట, పేడ; నేను దానిని ఆశించను, వెదకను' అని తీర్మానము చేసుకొనెను. ఎంతో డబ్బు సేవలో ఖర్చుపెట్టెను గాని డబ్బు తన చేతులకు అంటుకొన

నివ్వలేదు. చివరికి ఆయన చనిపోయినప్పుడు ఆయన సొరుగులో కొన్ని చిల్లర డబ్బులు తప్ప ఎటువంటి డబ్బు మిగుల్చుకోలేదని కనుగొన్నారు.



**సి.టి. స్టడ్** ఒక గొప్ప కోటీశ్వరుని కుమారుడు! అయితే ఆయన తన ఆస్తి అంతయు దేవునికిచ్చి ఆఫ్రికా దేశమునకు మిషనెరీగా వెళ్ళెను. దేవునికిచ్చిన దానికి అనేక రెట్లు ఆయన సేవలో ఖర్చు పెట్టుటకు దేవుడు ఆయనకు తిరిగి ఇచ్చెను.



**మదర్ థెరిస్సా** తన దగ్గర ఉన్న మూడు పెన్నీలు దేవుని చేతిలో పెట్టి, సేవను ప్రారంభించినప్పుడు ఎన్నో లక్షల మంది కుష్ఠ రోగులకు, అనాథ పిల్లలకు, మరణ శయ్యలపై ఉన్న భిక్ష గాండ్లకు సువార్తతో పాటు అన్నవస్త్రాలను అందించగలిగిన 'మిషనెరీ ఆఫ్ ఛారిటీ' అనే సంస్థను స్థాపించి తన చేతికి వచ్చిన ధనమంతా పేద ప్రజల కొరకే వినియోగించెను. సాధారణమైన తెల్లని వస్త్రాలు ధరిస్తూ, మితంగా భుజిస్తూ జీవిత కాలమంతా సేవ చేసెను. మరణించినప్పటికి ఆమెకంటూ మిగిలిన ఆస్తి నాలుగు తెల్ల చీరలేనట!



**పండిత రమాభాయి** ప్రభువును తెలుసుకొన్న తరువాత తన వలె విధవరాండ్రుగా, దిక్కు లేనివారిగా విడువబడిన వారికి యేసుక్రీస్తు ప్రేమ ఆదరణలను అందించాలని ఆశించి, 'ముక్తి మిషన్'ను స్థాపించి; అనేకమంది అంధులను, అనాథులను, విధవరాండ్రను, పతనమైన స్త్రీలను చేరదీసి వారి శారీరక, ఆధ్యాత్మిక అవసరతలు తీర్చెను. ఆమె ధనవంతులను, డాలర్లను ఆశ్రయించక; ప్రభువు ఐశ్వర్యవంతుడని, ఆయన ధనాగారమెప్పుడూ నిండి యుంటుందని నమ్మి ప్రతిరోజు, ప్రతి అవసరతను దేవుని మీద ఆధారపడి అనేకులకు ఆశ్రయమిచ్చెను.

**– యన్. జయపాల్**

**కల్వరి ప్రేమధార పత్రిక వార్షిక విరాళ మును Google Pay (G Pay) మరియు Phone Pe ద్వారా కూడా పంపించవచ్చు! దయచేసి కనీస రుసుము రూ. 200/- పంపి, పత్రికాభివృద్ధికి సహకరించండి! మీ వివరాలు కూడా తెలియజేయండి!**

**+91 9100 100 888**

**జీ-పే** **ఫోన్-పే**

# నరకము ఉన్నదా?

**"దేవుడు ప్రేమయై యున్నాడు"** (I యోహాను 4:8). ప్రాణము పెట్టునంతగా ఆయన మనలను ప్రేమించెను అని వింటున్నాము గదా! మరి నరకమును ఎందుకు సృష్టించెను? నరకమునకు మనలను ఎందుకు పంపును? అని కొందరు అనుకొనెదరు. నరకమంటే, ఏదో కొద్దికాలము శ్రమపెట్టే స్థలమని మరికొందరు అనుకొందురు. చచ్చిన తరువాత సంగతి ఎందుకు? నరకముందో, లేదో ఎవరికి తెలుసు? అని ఇంకొందరు సరిపెట్టుకొందురు. అయితే నరకమున్నదని, అది బహు భయంకరమైన స్థలమని, అది నిరంతరము ఉండేదని బైబిలు తెలియజేస్తున్నది.

**ప్రశ్న : నరకము ఎందుకు ఏర్పరచబడినది?**

**జవాబు :** నరకము సాతానుకు, వాని దూతలకు సిద్ధపరచబడినది (మత్తయి 25:41). అంతేగాని, అది దేవుని స్వరూపములో సృష్టించబడిన మన కొరకు ఏర్పరచబడలేదు. మనలను దేవుడు నరకములో వేయడు. అయితే దేవునిని తృణీకరించినవాడు, దేవునిపై తిరుగబడినవాడు, యేసుక్రీస్తు యొక్క ఉచిత రక్షణను అంగీకరించనివాడు తనకు తానే ఉగ్రతను సమకూర్చుకొని సాతాను సహవాసములో గడిపినచో నరకముచే పట్టుబడక మానడు.

నరకమును గురించి యేసుప్రభువు బహుగా హెచ్చరించెను. ఎందుకంటే, మనమెవ్వరము ఆ భయంకరమైన స్థలమునకు వెళ్ళి నశించిపోకూడదని హెచ్చరించెను. 'నరకాగ్ని' అని మత్తయి 5:22లోను, 'నరకములో నశించుట'ను గూర్చి మత్తయి 5:29లోను, 'నిత్యాగ్ని' అని మత్తయి 18:8లోను, 'నరక శిక్ష' అని మత్తయి 23:33లోను ప్రభువు హెచ్చరించెను.

అంతేగాక, లూకా 16:19-31 వరకు ఉన్న సంభవములో ప్రభువు ధనవంతుడు, లాజరు గురించి చెప్పెను. దేవునిని మరచి, తినుచు త్రాగుచు సుఖించుచు; తన ఇష్టానుసారముగా జీవించి మరణించిన ధనవంతుడు పాతాళములో పడి, ఆ అగ్ని జ్వాలలలో యాతనపడుచు బయటికి వచ్చుటకు, విడుదల పొందుటకు ప్రయత్నించి నను వీలుపడలేదని తెలియజేసెను. అయితే లాజరు దరిద్రుడైనప్పటికి, దేవునియందు విశ్వాసముంచినందున పరలోకమునకు చేరుటను గురించి తెలియజేసెను.

నరకము బహు భయంకరమైన స్థలము! అక్కడ ఏడ్పును, పండ్లు కొరుకుటయు ఉండును (మత్తయి 8:12). అక్కడ అగ్ని ఆరదు, పురుగు చావదు (మార్కు 9:48). అది అగ్ని గంధకములతో మండు గుండము (ప్రకటన 21:8). అది అడుగు (భాగము) లేని పాతాళము (సామెతలు 30:15,16; యెషయా 5:14).

ఈ భయంకరమైన నరకములో పడి మనం నశించిపోకూడదని, మనలను ప్రేమించిన దేవుడు మరణము ద్వారా మరణాన్ని జయించి, పాతాళము యొక్క తాళపు చెవులు తన స్వాధీనం చేసుకొనెను. మనకు పాతాళమును తప్పించుకొని, పరలోకములో ప్రవేశించు అధికృతను కలుగజేసెను. అయినను ఈ లోకాధికారియైన సాతానుకు బానిసలైన ప్రజలు అల్పకాల పాప భోగాలను, ఐశ్వర్యాలను ఆశిస్తూ అనంతుడైన దేవునిని మరచి; మరణము తరువాత ఉన్న శాశ్వత జీవమును గూర్చి ఆలోచించక తమ యిష్టానుసారముగా జీవిస్తున్నారు.

“అందుచేతనే పాతాళము గొప్ప ఆశ పెట్టుకొని అపరిమితముగా తన నోరు తెరచుచున్నది. వారిలో ఘనులును సామాన్యులును ఘోష చేయువారును హర్షించు వారును పడిపోవుదురు” (యెషయా 5:14) అని బైబిలు చెప్పుచున్నది. పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23). అయితే ఆ మరణము శరీర మరణమే కాక, అగ్ని గంధకములతో మండు గుండములో అహర్నిశలు అల్లాడవలసిన రెండవ మరణము!

“పిరికివారును, అవిశ్వాసులును అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము (ప్రకటన 21:8). కాని యేసుక్రీస్తునందు విశ్వాసముంచి; నా స్థానంలో, నా పాపముల కొరకు ఆయన మరణించియున్నాడని నమ్మినవారు; యేసుక్రీస్తు రక్తము సకల పాపముల నుండి నన్ను శుద్ధి చేయునని విశ్వసించినవారు మరణములో నుండి జీవములోనికి సాగిపోయెదరు.

“అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను విగ్రహారాధకులైనను, వ్యభిచారులైనను ఆడంగితనము గలవారైనను పురుష సంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి” (I కొరింథీ 6:9-11). “కాగా క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షా విధియు లేదు” (రోమా 8:1). ఈ భయంకరమైన నరకమును తప్పించుకొనుటకు ఒకే మార్గము, అది యేసుక్రీస్తే! యేసుక్రీస్తునందు విశ్వాసముంచినవాడు ఎంత మాత్రము నశించక నిత్య జీవములో పాలుపొందును.

కాబట్టి ప్రియ పాఠకా! ఈ భయంకరమైన నరకమును, దాని శిక్షను సాతానుతో, దాని అనుచరులతో పాటు అనుభవింపక దేవుడు మనలను ప్రేమించి, మన కొరకు సిద్ధపరచిన పరలోకములోనికి యేసునందు విశ్వాసముంచుట ద్వారా ప్రవేశించుదాం!

**- యస్. జయపాల్**

# బైబిల్లో మన యేసయ్య ప్రతిబింబము

| | |
|---|---|
| ☞ ఆదికాండము | స్త్రీ యొక్క బీజము |
| ☞ నిర్గమకాండము | పస్కా గొఱ్ఱెపిల్ల |
| ☞ లేవీయకాండము | పాప పరిహారార్థ బలియగు మేక |
| ☞ సంఖ్యాకాండము | అరణ్యములో ఎత్తబడిన సర్పము |
| ☞ ద్వితీయోపదేశకాండము | ఆశ్రయ దుర్గము |
| ☞ యెహోషువ | రాహాబు ఇంటికి కట్టిన ఎఱ్ఱని దారము |
| ☞ న్యాయాధిపతులు | పరిపూర్ణ న్యాయాధిపతి |
| ☞ రూతు | సమీప బంధువు, విమోచకుడు |
| ☞ I సమూయేలు | నమ్మకమైన ప్రవక్త |
| ☞ II సమూయేలు | నిజమైన దావీదు కుమారుడు |
| ☞ I రాజులు | వాగ్దానములు స్థిరపరచువాడు |
| ☞ II రాజులు | రోషము గల దేవుడు |
| ☞ I దినవృత్తాంతములు | పాలించే దేవుడు |
| ☞ II దినవృత్తాంతములు | మన విమోచకుడు |
| ☞ ఎజ్రా | నమ్మకమైన లేఖకుడు |
| ☞ నెహెమ్యా | పునర్నిర్మాణకుడు |
| ☞ ఎస్తేరు | ద్వారం వద్ద మొర్దెకై |
| ☞ యోబు | సజీవుడైన విమోచకుడు |
| ☞ కీర్తనలు | నా కాపరియైన ప్రభువు |
| ☞ సామెతలు | మన జ్ఞానం |
| ☞ ప్రసంగి | మా నిజమైన సంతృప్తి |
| ☞ పరమగీతము | అందమైన పెండ్లి కుమారుడు |
| ☞ యెషయా | శ్రమపడు సేవకుడు |
| ☞ యిర్మీయా | న్యాయమైన కొమ్మ |
| ☞ విలాపవాక్యములు | విలపించు ప్రవక్త |
| ☞ యెహెజ్కేలు | దేవుని కుమారుడు |
| ☞ దానియేలు | కొలిమిలో నాల్గవ మనిషి |
| ☞ హోషేయ | నమ్మకమైన భర్త |
| ☞ యోవేలు | పునరుద్ధరించేవాడు |
| ☞ ఆమోసు | భారం మోసేవాడు |
| ☞ ఓబద్యా | శక్తివంతమైన న్యాయమూర్తి |

| | |
|---|---|
| ☞ యోనా | **విదేశీ సువార్తికుడు** |
| ☞ మీకా | **మా శాంతి** |
| ☞ నహూము | **ప్రతీకారం తీర్చుకొనేవాడు** |
| ☞ హబక్కూకు | **తన పవిత్ర దేవాలయంలో ప్రభువు** |
| ☞ జెఫన్యా | **రక్షించే శక్తిగల ప్రభువు** |
| ☞ హగ్గయి | **ప్రభువులకు ప్రభువు** |
| ☞ జెకర్యా | **ప్రక్షాళన ఊట** |
| ☞ మలాకీ | **నీతిసూర్యుడు** |
| ☞ మత్తయి | **వాగ్దాన నెరవేర్పైన మెస్సయ్య** |
| ☞ మార్కు | **నమ్మకమైన సేవకుడు** |
| ☞ లూకా | **పాపుల స్నేహితుడు** |
| ☞ యోహాను | **దేవుని కుమారుడు** |
| ☞ అపొస్తలుల కార్యములు | **ఆరోహణమైన ప్రభువు** |
| ☞ రోమీయులకు | **పరిహారకుడు** |
| ☞ I కొరింథీయులకు | **మన నీతి** |
| ☞ II కొరింథీయులకు | **ఆదరించువాడు** |
| ☞ గలతీయులకు | **చట్టం యొక్క శాపము నుండి విమోచించువాడు** |
| ☞ ఎఫెసీయులకు | **సంఘ అధిపతి** |
| ☞ ఫిలిప్పీయులకు | **చాలిన దేవుడు** |
| ☞ కొలొస్సయులకు | **దేవుని సంపూర్ణత** |
| ☞ I థెస్సలొనీకయులకు | **పరలోకము నుండి తిరిగి రానున్న దేవుడు** |
| ☞ II థెస్సలొనీకయులకు | **మండుతున్న అగ్నితో రానున్న న్యాయమూర్తి** |
| ☞ I తిమోతి | **మన రాయబారి** |
| ☞ II తిమోతి | **మన గురువు** |
| ☞ తీతుకు | **మన నిరీక్షణ** |
| ☞ ఫిలేమోనుకు | **చాలిన దేవుడు** |
| ☞ హెబ్రీయులకు | **మా గొప్ప ప్రధాన యాజకుడు** |
| ☞ యాకోబు | **ద్వారము వద్ద నిలబడిన న్యాయమూర్తి** |
| ☞ I పేతురు | **ప్రధాన కాపరి** |
| ☞ II పేతురు | **వేకువ చుక్క** |
| ☞ I యోహాను | **జీవపు వాక్యం** |
| ☞ II యోహాను | **తండ్రి కుమారుడు** |
| ☞ III యోహాను | **సత్యము** |
| ☞ యూదా | **పరిశుద్ధులతో రానున్న ప్రభువు** |
| ☞ ప్రకటన | **రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు** – ఎడిటర్ |

# చేయగలిగినంతా చేసానా?

మిచ్‌గన్ సరస్సు ఓ సముద్రం లాంటిది! ఈ సరస్సులో అప్పుడప్పుడు పెద్ద పెద్ద తుఫానులు చెలరేగుతుంటాయి. ఆ ప్రాంతంలో ఉండే ఒక పట్టణంలోని విద్యార్థుల్లో కొంతమంది "ప్రాణ సంరక్షక దళం" అనే పేరుతో ఒక వ్యవస్థను ప్రారంభించి జలగండానికి గురయ్యే చాలామందిని రక్షిస్తూ వచ్చారు.

ఒక రోజున "లేడీ ఎల్గిన్" అనే ఒక రవాణా నౌక, ప్రళయం లాంటి తుఫానులో చిక్కుపడిపోయింది. ఈ వార్తను విన్న ఈ దళం, భీభత్సకరంగా ప్రకృతిని చిందరవందర చేస్తున్న సముద్ర తీరానికి చేరి నిలుచున్నారు. ఆ ఓడలోని ప్రజలను అంత భయంకరమైన తుఫానులో ఎలా రక్షించాలా? అని వ్యూహాలు పన్నుకొంటూ ఉండగా, ఈతలో ఆరితేరిన ఓ యువకుడు చెంగుమని ఆ జలగుండంలోకి దూకి అతి శీతలమైన ఆ జలాల గుండా ఆ ఓడను చేరి 15 మారులు అటు, ఇటు ఈదుకొంటూ 15 మందిని ఒడ్డుకు చేర్చాడు.

పాపం పూర్తిగా అలసిపోయాడు. చలి వలన చేతులు, కాళ్ళు బిగబట్టుకు పోయాయి. అందుకని అతణ్ణి అగ్గిమంట దగ్గర కూర్చోబెట్టారు. కాని 'స్పెన్సర్' అనే ఆ అబ్బాయి ఆ ఓడవైపే చూడసాగాడు. ఆ భయంకర కెరటాల మీద ఓ మానవ శిరస్సు కనబడింది. మళ్ళీ వెంటనే జల సమాధిలోకి దూకాలన్నట్టుగా, ఒక్క లంఘింపుతో ఆ సరస్సులో పడ్డాడు. మునిగిపోతూ ఉన్న మరొక స్త్రీని ఒడ్డుకు చేర్చాడు! వచ్చీ రావడంతోనే కూలబడ్డాడు. అతనిని ఒక ఆసుపత్రిలో చేర్చారు. అప్పుడప్పుడే వస్తున్న స్మారకంలో "చేయగలిగినంతా చేసానా?" అని కలవరింప సాగాడు. అతని స్నేహితులు "స్పెన్సర్! నీవు 16 మందిని రక్షించావు. నిన్ను బట్టి మేము గర్విస్తున్నాము" అని అతణ్ణి ప్రశంసించారు. వెనువెంటనే "నా శాయశక్తులు వినియోగించి నేను చేయగలిగినంతా చేసానా?" అని తనను తాను ప్రశ్నించుకొన్నాడు.

క్రైస్తవ సేవ యొక్క స్థాయి ఇదే! మన సేవ – ఏదో చేసామన్నట్లు తృప్తిపడక, "చేయగలిగినంతా చేసామా?", "శాయశక్తులా కష్టపడ్డామా?" అని ప్రశ్నించు కోకుండా ఉత్తమ క్రైస్తవ సేవకులుగా ఉండలేరు (లూకా 17:10). **– యన్. జయపాల్**

**ఈ పత్రిక ఉచితం కాదు! కనీస వార్షిక విరాళము**
**రూ. 200/- పంపి, క్రమంగా పొందగలరు!**

# ఈ సంవత్సరంలో

## జరిగిన మీటింగులు

| | | |
|---|---|---|
| **జనవరి** | **4** | - విశాఖపట్నం |
| | **15** | - ఖమ్మం |
| | **26** | - బెంగుళూరు |
| **ఫిబ్రవరి** | **1,2** | - కర్నూలు |
| | **3,4,5** | - విజయవాడ |
| | **15,16,17** | - గుంటూరు |
| | **22,23** | - రాజమండ్రి |
| **మార్చి** | **1,2,3** | - నందిగామ |
| | **10,11,12** | - దోహా (కతార్) |
| | **22,23,24** | - బాపట్ల |
| **ఏప్రిల్** | **3,4,5** | - పామర్రు |
| | **18,19,20** | - మధిర |
| | **25,26,27** | - ఆగిరిపల్లి |
| **మే** | **1,2,3** | - ఏలూరు |
| | **7** | - హైదరాబాద్ |
| **జూన్** | **2** | - సింగపూర్ |
| | **12** | - హైదరాబాద్ |
| | **30** | - దుబాయ్ |
| **జూలై** | **11,12** | - ఢిల్లీ |
| | **15** | - చెన్నై |
| | **25** | - విశాఖపట్నం |
| | **28** | - దుబాయ్ |
| **ఆగస్టు** | **15** | - బెంగుళూరు |
| | **16** | - రాజమండ్రి |
| **సెప్టెంబరు** | **12** | - ఉప్పాడ |
| | **13** | - కాకినాడ |
| | **17** | - హైదరాబాద్ |
| | **19** | - కోయంబత్తూర్ |
| **అక్టోబరు** | **24** | - విజయవాడ |
| | **26** | - మంచిర్యాల |
| **నవంబరు** | **28** | - ముంబై |

## బీదల పరిచర్య

| | | |
|---|---|---|
| **జూన్** | **24** | - సొలొమోన్ చిల్డ్రన్స్ హోమ్ |
| **జూలై** | **8** | - న్యూ హోప్ చిల్డ్రన్ హోమ్ |
| **ఆగస్టు** | **12** | - మరియాస్ హోమ్ ఫర్ ఏజ్డ్ |
| | **13** | - అన్నాల్ చిల్డ్రన్ హోమ్ |
| | **22** | - శ్రీ అరుణోదయ హోమ్ |
| | **25** | - లిటిల్ డ్రాప్స్ ఓల్డేజ్ రిహేబిలిటేషన్ సెంటర్ |
| | **31** | - జీసస్ ద వే ట్రస్ట్ |
| **సెప్టెంబరు** | **3** | - డాజ్లింగ్ స్టోన్ ఆర్ఫనేజ్ |
| | **6** | - వోయిస్ ఆఫ్ హెవెన్ |
| | **9** | - హోప్ ఫర్ హోప్‌లెస్ ఇంటర్నేషనల్ |
| | **10** | - క్యాన్సర్ పేషెంట్లు |
| **సెప్టెంబరు** | **26** | - అనైకుం కరంగళ్ |
| | **28** | - వాకుమ్ దైవాంగళ్ |
| **అక్టోబరు** | **5** | - హోప్ సైకియాట్రిక్ రిహాబిలిటేషన్ సెంటర్ ఫర్ ఉమెన్ |
| | **7** | - కరుణై విల్లా ట్రస్ట్ |
| | **12** | - మనసు |
| | **17** | - ఓపెన్ డోర్ ఆర్ఫనేజ్ |
| | **21** | - బర్డ్స్ నెస్ట్ ఓల్డేజ్ హోమ్ |
| | **26** | - ప్రేమ వాసం |
| **నవంబరు** | **11** | - అరుల్ ఇల్లాం ట్రస్ట్ |
| | **14** | - గాడ్స్‌చిల్డ్రన్ చారిటబుల్ ట్రస్ట్ |
| | **21** | - కొన్ని ప్రాంతములలో రోడ్ల ప్రక్కల నున్నవారు |

# క్రిస్మస్ ఇవాన్స్ (1766-1838)



క్రిస్మస్ ఇవాన్స్ 1766వ సంవత్సరములో సామ్యూల్, జోయన్నా ఇవాన్స్ దంపతులకు డిశంబర్ 25వ తారీఖున అనగా క్రిస్మస్ రోజున పుట్టెను. కనుక ఆయనకు క్రిస్మస్ ఇవాన్స్ అను పేరు పెట్టిరి. ఈయన తల్లిదండ్రులు చాలా పేదవారు. 9 సంవత్సరముల వయస్సప్పుడే ఇతని తండ్రి చనిపోయెను. గనుక ఇవాన్స్ ఆ తరువాత 8 సంవత్సరములు కౄరుడైన తన మేనమామ దగ్గర కఠినమైన దాస్యము చేయవలసి వచ్చెను.

అయితే తన 17వ సంవత్సరమున మేనమామ ఇంటిని వదలి ప్రభువు బిడ్డలతో చేరెను. అప్పటి నుండి ఉజ్జీవ కూటములకు వెళ్ళుచుండెను. చదువుట, వ్రాయుట నేర్చుకొనెను. తానెంతో పాపినని గ్రహించి, రక్షణ పొందెను. అజ్ఞానినని, ప్రసంగించుట చేతకానివాడినని నిరుత్సాహపడుచుండెను. ఇతరుల ప్రసంగాలను, ప్రార్థనలను కంఠతః పట్టి; అలాగే ప్రార్థించుటకు, ప్రసంగించుటకు ప్రయత్నించుచుండెను. అనేకసార్లు తన రక్షణను గూర్చి అనుమానపడుచుండెడివాడు. గాని దేవుని ఆత్మ ఆయనను బలపరచుచుండెను.

రక్షణ పొందిన తరువాత ఒక రాత్రి తన పాత స్నేహితులు దారి కాచి, నిర్దాక్షిణ్యంగా కొట్టిరి. ఆ దెబ్బలకు అతడు ఒక కంటిని కోల్పోయెను. గనుక అప్పటి నుండి అతడు ఒంటికన్ను ప్రసంగీకుడని పిలువబడెను. 1789వ సంవత్సరములో 'కార్నర్వోన్‌షైర్ బాప్టిస్టు సంఘము'నకు సువార్త నిమిత్తము ఆహ్వానింపబడెను. ఆ తరువాత సువార్త ప్రకటింప మొదలుపెట్టిన సంవత్సరము లోగానే అనేకులు ఈయన ప్రసంగాల ద్వారా రక్షింపబడుతున్న సమయములో పాస్టర్‌గా అభిషేకం పొందారు. 24 సంవత్సరముల వయస్సులో తాను అభిషేకము పొంది, బాప్టిస్టు సంఘముల మధ్యకు మిషనెరీగా పంపబడెను. ఆయన కాలినడకన చిన్న చిన్న గ్రామములకు వెళ్ళి, ఆదివారములలో ఇంచుమించు ఐదు ప్రసంగములు చేయుచుండెడివాడు. ఆయన వస్త్రధారణ సామాన్యమైనదిగాను, ఎటువంటి ఆకర్షణ లేనిదిగాను ఉన్నప్పటికిని; ఆయన యొద్దకు గుంపులు గుంపులుగా జనులు వచ్చి, సువార్త వినుచుండిరి.

అయినను క్రిస్మస్ ఇవాన్స్ లోతైన శుద్ధీకరణ కొరకును, పరిశుద్ధాత్మ నింపుదల కొరకును మొఱ్ఱపెట్టుచుండెడివాడు. దేవుని వాక్యము యొక్క శక్తి ఇతరులకు బోధింపక ముందు, తన్ను అనుభవింపనిమ్మని ప్రార్థించుచుండెడి వాడు. ప్రభువతనిని బలపరచగా, దేవుని ఆత్మచేత నింపబడిన ఇవాన్స్ ప్రసంగించుచుండగా; ఉజ్జీవపు

అగ్ని ప్రజలను అంటుకొని, 'ఇంగ్లీషియా' దీవికి, ఆ తరువాత 'వేల్స్' అంతటికి ప్రాకెను. ఆంగ్లేసే పట్టణములో 35 సంవత్సరములు సువార్తను ప్రకటించి 16 సంఘాలను స్థాపింపజేసారు. ఇతని ప్రసంగములు వినినవారు కన్నీటితో, రోదనతో పాపముల కొరకు ఏడ్చుట; పాప క్షమాపణ పొంది, సంతోషముతో గంతులు వేయుట జరుగుచుండెడిది.

ఇవాన్స్ విద్యా విహీనుడుగాను, పిరికివాడుగాను, ఒంటి కన్ను గలవాడుగాను ఉన్నప్పటికి; గొప్ప ఉజ్జీవకర్తగా ప్రభువు చేతిలో వాడబడెను. పరిశుద్ధాత్మకు తన్ను తాను అప్పగించుకొని ఆయన చేతిలో పనిముట్టుగా ఉండుట ఇవాన్స్ సేవ యొక్క రహస్యం! 'ప్రియమైన క్రిస్మస్ తాత' అని ఆయనను వృద్ధాప్యములో పిలుచుచుండెడి వారు. ఆలాగు ఆయన 130 సంవత్సరముల వయస్సు వరకు ప్రభువు కొరకు జీవించి, పండు వృద్ధుడుగా 1836వ సంవత్సరము జూలై 23వ తేదీన విజయ గీతములు పాడుచు ఒంటికన్ను క్రిస్మస్ ఇవాన్స్ ప్రభువు సన్నిధికి చేరెను. **– ఎడిటర్**

## 'కల్వరి ప్రేమధార' పాఠకులకు విజ్ఞప్తి!

✦ పత్రికను మీరు కొనసాగించగోరితే, భారభరితమైన ఈ పరిచర్యకు M.O. లేక G-Pay/Phone Pe (9100 100 888) ద్వారా మీ వార్షిక చందా పంపండి! మీ దగ్గర నుండి ఎటువంటి సమాచారం రానియెడల పత్రిక మీకు అవసరం లేదని గుర్తించి నిలిపివేయబడును. దయచేసి క్షమించండి!

✦ మీ అడ్రస్‌లో మార్పు ఉన్నా, ఒకటి కంటె ఎక్కువ పత్రికలు వస్తున్నా; ఏ ఏ పేర్లతో వస్తున్నాయో దయచేసి వివరముగా తెలియజేయండి!

✦ పత్రిక రుసుము పంపిన విషయము, ఇంకా ఇతర వివరముల కొరకు **89 39 39 39 39** కి (10 A.M. - 10 P.M.) ఫోన్ చేయండి! లేక Whatsapp ద్వారా తెలియజేయండి!

– ఎడిటర్

**మా చిరునామా :**
**Dr. N. JAYAPAUL,**
**29, New Colony Road,**
**Velachery,**
**Chennai - 600 042.**

మరిన్ని వివరములకు :
(0) 89 39 39 39 39

ఈ QR Codeను Scanచేసి
మీ విరాళములను పంపించగలరు!

**JAYAPAUL FOUNDATIONS**

# ‘కల్వరి చర్చి’ (చెన్నై)
# ‘ఆదివారము ఆరాధన’లకు ఆహ్వానము!


★ చెన్నైలోని ‘కల్వరి చర్చి’లో ప్రతి ఆదివారం జరిగే ఆరాధనలలో పాల్గొని, దైవాశీస్సులు పొందండి!

★ ‘కల్వరి దర్శనం’ టి.వి. పరిచర్య ద్వారా, సోషల్ మీడియా పరిచర్య ద్వారా మీరు పొందుచున్న మేలులను తెలియజేసి, ప్రభువును మహిమపరచండి!

★ మీ ప్రార్థన అవసరతల కొరకు నేరుగా ప్రార్థించుటకు దైవజనులు Dr. N. జయపాల్ గారు అందుబాటులో ఉంటారు!

★ ఆదివారం జరిగే ఆరాధనలలో పాల్గొనవచ్చు! వ్యక్తిగతంగా దైవజనులు Dr.N. జయపాల్ గారిని కలిసి ప్రార్థన చేయించుకోవచ్చు! మీ విరాళములను చెల్లించవచ్చు!

మీరు ముందుగానే ఫోన్ చేసి; అడ్రస్, వివరాలు తెలుసుకొని రండి!




**పూర్తి అడ్రస్ కొరకు ఈ క్రింద ఇవ్వబడిన QR కోడ్‌ను స్కాన్ చేయండి!**

**మా చిరునామా :**

**Dr. N. JAYAPAUL,**
**29, New Colony Road,**
**Velachery, Chennai - 600 042.**

**మరిన్ని వివరములకు**
**89 39 39 39 39 నంబర్‌కు**
**(10 A.M. - 10 P.M.) ఫోన్ చేయగలరు!**

# టి.వి. పరిచర్యలో పాలిభాగస్థులవ్వండి!

'కల్వరి దర్శనం' టి.వి. కార్యక్రమం ప్రతిరోజు స్టార్ మా మూవీస్‌లో ఉదయం 6:30 ని॥లకు; శుభవార్తలో రాత్రి 7:00 గం॥లకు, ఆరాధనలో 8:00 గం॥లకు ప్రసారమగు చున్నవి. ఈ కార్యక్రమాలు కొనసాగునట్లు ఈ పరిచర్యల ద్వారా మేలు పొందుచున్న మీరు ప్రార్థించండి! మీ విరాళములు పంపుట ద్వారా ఈ పరిచర్యలో పాలిభాగస్థులవ్వండి!

వివిధ ఛానల్స్‌లో, వివిధ సమయాలలో హిందీ, తమిళం మరియు మలయాళం, బెంగాలీ, ఒరియా భాషలలో కూడా 'కల్వరి దర్శనం' టి.వి. కార్యక్రమాలు ప్రసారమగు చున్నవి!

**ఇట్టి భారభరితమైన టి.వి. పరిచర్యలలో మీరు కూడా పాలిభాగస్థులగునట్లు రూ. 1,000/- లేక రూ. 10,000/- లేక ప్రభువు మిమ్మును ప్రేరేపించిన కొలది మీ విరాళములను, కానుకలను పంపి; దైవాశీస్సులు పొందండి!**

**M.O. ద్వారా, D.D. ద్వారా, Cheque ద్వారా లేక ఇప్పుడు అందరికీ అందుబాటు లోనికి వచ్చిన Online/ QR Code ద్వారా మీ విరాళములు పంపించవచ్చు!**

మీ కానుకలను, విరాళములను పంపుటకు

ఈ QR కోడ్‌ను Scan చేసుకోనండి!

## మరియు అకౌంట్ వివరములు

**ICICI Bank Current A/c No: 021205006901**
**I.F.S. Code : ICIC0000212,**
**Branch: Santhome, Chennai-4.**

**State Bank of India S.B. A/c No: 30699437837**
**I.F.S. Code : SBIN0001444,**
**Branch: Kodambakkam, Chennai-24.**

**Union Bank of India S.B. A/c No: 2072-111-00000-229**
**I.F.S. Code : UBIN082075,**
**Branch: Kodambakkam, Chennai-24.**

మీరు విరాళము పంపు విషయములో వివరములకై **(0) 8939393939** నంబర్‌కు ఫోన్ చేయండి! లేక మీ పేరు, సెల్ నంబర్, విషయము ఈ సెల్ నంబర్‌కు SMS చేయండి!

**T.V. పరిచర్యకు మీ విరాళములు పంపుటకు మా చిరునామా :**
**JAYAPAUL FOUNDATIONS,**
**29, NEW COLONY ROAD,**
**VELACHERY, CHENNAI-600042.**

*Published and Edited by* :
**N. JAYAPAUL, 29, New Colony Road, Velachery, Chennai - 600 042.**



తెలుగు, హిందీ, తమిళం, మళయాళం, ఒరియా
మరియు బెంగాలీ భాషలలో ప్రసారమవుచున్న
కల్వరి దర్శనం
టీవీ కార్యక్రమములు
ప్రతి రోజు
మా మూవీస్
ప్రతి రోజు ఉ:6:30
ఆరాధన
ప్రతి రోజు రా:8:00
శుభవార్త
ప్రతి రోజు రా:7:00
శుభసందేశ్
ప్రతి సోమ - శని రా:7:30
మరిన్ని ఇతర భాషలలో
సంబికై
సోమ - శుక్రవారం రా:7:00
హార్వెస్ట్
సోమవారం మ:3:30
అలంకార్
ప్రతి శని, ఆదివారం - ఉ: 6:30
தமிழன் తమిళన్
ప్రతి శని రా: 7:30; ఆది రా: 6:00
జీ బంగ్లా
ప్రతి శుక్రవారం ఉ: 6:30
మరిన్ని ఇతర భాషలలో కల్వరి దర్శనం కార్యక్రమములు అందించుటకు ప్రార్థించండి,
మీ సహకారమును అందించండి. వివరములు 8939 39 3939కు ఫోన్ చేయగలరు
You Tube DR JAYAPAUL 95 0000 1111
మీ విరాళములు పంపుటకు
Google Pay PhonePe 95 0000 1111
ICICI Bank
A/C NO : 0212 0500 6901
IFSC : ICIC0000212
BRANCH : SANTHOME
Union Bank of India
A/C NO : 207211100000229
IFSC : UBIN0820725
BRANCH : KODAMBAKKAM
SCAN QR CODE
TO SEND OFFERINGS
SBI
A/C NO : 306 99 437 837
IFSC : SBIN0001444
BRANCH : KODAMBAKKAM
For More details call/whatsapp: 8939 39 3939
2024 నూతన సంవత్సరపు క్యాలెండర్లు సిద్ధముగా ఉన్నవి
క్యాలెండర్లు కావలసినవారు ఇప్పుడే 8939 39 3939 నెం:కు ఫోన్ లేదా వాట్సాప్ చేయండి.



గమనించండి!
ప్రత్యేక ఆరాధనలు - చెన్నై
ఐశ్వర్య మహల్
151, జవహర్లాల్ నెహ్రూ రోడ్,
అరుంబాక్కం, చెన్నై- 600106.
VENUE
AYSWARYA MAHAL
151, JAWAHARLAL NEHRU ROAD,
ARUMBAKKAM, CHENNAI-600106
క్రిస్మస్ ఆరాధన 25-12-2023 (సోమవారం) ఉ.10 గం||లకు
వాచ్ నైట్ మరియు నూతన సంవత్సర ఆరాధనలు
కనిపెట్టు ఆరాధన
WATCH NIGHT SERVICE
31-12-2023 - 9PM -1AM
నూతన సంవత్సర ఆరాధన
NEW YEAR SERVICE
01-01-2024 - 10AM-1PM
ప్రార్థన, వాగ్దానములతో నూతన సంవత్సరములో ప్రవేశించుదాము రండి!
FOR DETAILS: 89 39 39 39 39 WHATSAPP: 95 0000 1111
YouTube
అనుదిన ధ్యానం 7AM
హెచ్చరిక 3PM
కల్వరి ప్రతిధ్వని 9PM
మన్నా మనకు 12AM
facebook
అనుదిన మన్నా 6AM
ఇదిగో మీకొక మాట 12PM
దిద్దుబాటు 6PM
నేటి వాగ్దానం PROMISE 12AM
FOLLOW OUR SOCIAL MEDIA PAGES SUBSCRIBE - LIKE - SHARE
YOUTUBE.COM @DRJAYAPAUL
FACEBOOK.COM @DRJAYAPAUL
INSTAGRAM.COM @DRJAYAPAUL
TWITTER.COM @DRJAYAPAUL
GET -TOGETHER
KOLKATA
DECEMBER 13TH 2PM-10PM
BIBLE SOCIETY OF INDIA JAWAHARLAL NEHRU ROAD , KOLKATA,